నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శుక్రవారం 17-4-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 227 | పేజీలు:4 | వెల: రూ.1/-

భారత్‌లో కరోనాతో 414 మంది మృతి : కేంద్ర ఆరోగ్య శాఖ

న్యూఢిల్లీ : భారత్‌లో కరోనా వైరస్‌తో ఇప్పటి వరకు 414 మంది మృతి చెందినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఇప్పటి వరకు దేశంలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 12,380కి చేరిందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ లవ్ అగర్వాల్ తెలిపారు. నిన్న ఒక్కరోజే 941 కేసులు నమోదు అయ్యాయని పేర్కొన్నారు. మొత్తంగా ఈ వైరస్ నుంచి 1489 మంది కోలుకున్నారని ఆయన స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా 325 జిల్లాల్లో కరోనా వైరస్ కేసులు నమోదు కాలేదని తెలిపారు.

అయితే 17 రాష్ట్రాల్లోని 27 జిల్లాల్లో గత 14 రోజుల నుంచి ఒక్క కరోనా కేసు కూడా నమోదు కాలేదన్నారు. దేశ వ్యాప్తంగా 2,90,401 మందికి కరోనా పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థతో నిన్న జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ పాల్గొన్నట్లు తెలిపారు. కరోనా వైరస్ వ్యాప్తి నిరోధానికి తీసుకుంటున్న చర్యలపై చర్చించామని చెప్పారు. వలస కూలీలకు ఆహారం, నిత్యావసరాలు సమకూరుస్తున్నట్లు తెలిపారు. అత్యవసరాల కొరత లేకుండా చూస్తున్నామని స్పష్టం చేశారు. లాక్‌డౌన్‌లో పని చేసే సిబ్బంది ఆరోగ్యంపై దృష్టి సారిస్తున్నామని కేంద్ర ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది.

జిహెచ్ఎంసికి పదిలక్షల విలువైన శానిటైజర్లు

ఎన్‌ఫో÷-స్‌మెంట్ డైరెక్టర్‌కు అందించిన మంత్రి తలసాని

జంటనగరాల్లో పారిశుద్య సిబ్బంది కృషిని అభినందించిన మంత్రి

సిఎం కెసిఆర్ ముందస్తు వ్యూహంతో తీవ్రత తగ్గిందని వెల్లడి

విపక్షాలు విమర్శలు కట్టిపెట్టాలని తలసాని హితవు

హైదరాబాద్,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): రూ.10 లక్షల విలువైన శానిటైజర్లను జీహెచ్ఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌కు మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ అందజేశారు. నగరంలో పారిశుద్యంతో పాటు కరోనా కట్టడికి తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని అన్నారు. పారిశుధ్య సిబ్బంది చేస్తున్న కృషిని మంత్రి అభినందించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రతిపక్షాలు వీలైతే సహకరించాలి లేదా ఇంట్లో కూర్చోవాలని ఆయన సలహా ఇచ్చారు. గాలి మాటలు, విమర్శలు చేయడం సరికాదని ఆయన హితవు పలికారు. 12 కిలోల బియ్యం ఇస్తుంటే ఒక్కరూపాయే ఇచ్చారంటూ.. ప్రతిపక్షాల నేతలు బుద్ధి లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం మంచిగా చేయకపోతే వైద్యుడిని, పారిశుద్ధ్య సిబ్బందిని.. టీపీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎందుకు సన్మానించినట్లు? అని తలసాని ప్రశ్నించారు. ఏసీ రూముల్లో మీటింగ్‌లు పెట్టుకుని మాట్లాడటం సబబు కాదని మంత్రి హితవు పలికారు. ఇకపోతే మరికొన్ని రోజులు ప్రజలు ఓపిక పట్టి ఇంట్లో నుంచి ఎవరూ బయటకు రావొద్దని, అందరూ ఇంట్లోనే ఉండాలని ఆయన ప్రజలను కోరారు. ప్రజలు మాస్కులు ధరించాలని మంత్రి చెప్పారు. రెడ్ జోన్ ఏరియాలో వైద్యులు, మున్సిపల్ సిబ్బంది, పోలీసులు చిత్తశుద్ధితో పని చేయడాన్ని ఆయన అభినందించారు. సిఎం కెసిఆర్ తీసుకున్న ముందస్తు చర్యలతో రాష్ట్రంలో కరోనా ముప్పు తక్కువగా ఉందన్నారు.

ప్రపంచాన్ని భయానికి గురి చేస్తున్న కరోనా వైరస్‌ను కట్టడి చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని మంత్రి తెలిపారు. కరోనాకు మందులేదని, వ్యాధి బారిన పడకుండా ముందస్తు చర్య లు తీసుకోవడమే నివారణోపాయమని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలుగా చెప్పుకునే అమెరికా, స్పెయిన్, ఇటలీ, యుకె వంటి దేశాలు కరోనా నివారణకు భారత్ అనుసరిస్తున్న విధానాలవైపు దృష్టి సారిస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. భారత్‌లాంటి అత్యధిక జనాభా కల దేశంలో కరోనా వంటి మహమ్మారిని ఎదిరించడం కష్టతరమైన పనే అయినప్పటికీ, ఈ వైరస్‌ను అరికట్టడంలో సత్ఫలితాలు సాధిస్తున్నామని ఆయన చెప్పారు. లాక్‌డౌన్ వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నా, కరోనాను కట్టడి చేసేందుకు ప్రజలు సహకరిస్తున్నారని ఆయన కొనియాడారు. తెలంగాణలో సిఎం కెసిఆర్ త్రిముఖ వ్యూహంతో కరోనా వ్యాధి రాకుండా ముందుకు సాగుతున్నారని తెలిపారు. భౌతిక దూరం పాటించడం, పేదలకు ఆహార సమస్యలు రాకుండా చూడటం, అన్ని రకాల వైద్య సేవలకు సిద్ధపడి ఉండటమనే త్రిముఖ వ్యూహంతో కరోనాను ఎదుర్కొంటున్నామన్నారు. తెలంగాణలో లాక్‌డౌన్ పక్కాగా అమలవుతోందన్నారు. లాక్‌డౌన్ ప్రకటించకపోతే లక్షల సంఖ్యలో కరోనా వ్యాధి బారిన పడేవారన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ కంటైన్మెంట్ జోన్లలో ఆకస్మిక పర్యటనతో పరిశీలించిన మంత్రి కెటిఆర్

ఆరుగురు ఐపీఎస్ అధికారులకు పదోన్నతులు

హైదరాబాద్,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు ఐపీఎస్ అధికారులకు పదోన్నతులు లభించాయి. 2006 బ్యాచ్ ఐపీఎస్ అధికారులకు డీఐజీలుగా పదోన్నతి లభించింది. డీఐజీలుగా పదోన్నతి పొందిన వారిలో కార్తికేయ, రమేశ్ నాయుడు, సత్యనారాయణ, సుమతి, శ్రీనివాసులు, వెంకటేశ్వరరావు ఉన్నారు. సీఐడీ డీఐజీగా సుమతికి పదోన్నతి లభించింది. అలాగే సీఐడీ డీఐజీగా శ్రీనివాసులుకు ,సైబరాబాద్ సంయుక్త సీపీగా వెంకటేశ్వరరావుకు మాదాపూర్ డీసీపీగా అదనపు బాధ్యతలు కట్టబెట్టారు.

డీఐజీ స్థాయిలో నిజామాబాద్ పోలీసు కమిషనర్‌గా కార్తికేయకు పదోన్నతి దక్కింది. డీఐజీ స్థాయిలో పోలీసు అకాడమీ ఉపసంచాలకులుగా రమేశ్ నాయుడుకు పదోన్నతి దక్కింది .డీఐజీ స్థాయిలో రామగుండం పోలీసు కమిషనర్‌గా సత్యనారాయణకు పదవి దక్కింది

మాజీ ఎంపి వి.తులసీరామ్ కన్నుమూత

సంతాపం ప్రకటించిన టిడిపి నేతలు

హైదరాబాద్,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): టిడిపిలో సీనియర్ నేత, మాజీ ఎంపి వి.తులసీరం కన్నుమూశారు. శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గగన్‌పహాడ్ గ్రామంలోని తన స్వగృహంలో తులసీరాం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతన్నారు. గగన్ పహాడ్ గ్రామ సర్పంచ్‌గా 1959 నుంచి 1971 వరకు పనిచేశారు. రాజేంద్రనగర్ పంచాయతీ సమితీ ప్రసిడెంట్‌గా పనిచేశారు. 1971 నుంచి 1977 వరకు ఐదవ లోక్‌సభకు, 1977 నుంచి 1979 వరకు ఆరవ లోక్‌సభకు నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పార్లమెంట్ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందారు. రంగారెడ్డి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా కొద్దికాలం పనిచేశారు. టిడిపిలో ఆయన కీలక భూమిక పోషించారు. అలాగే పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడిగా కూడా పనిచేశారు. ఆయన మృతికి టిడిపి అధ్యక్షుడు రమణ, పార్టీ సీనియర్ నేతలు రావుల చంద్రశేఖర్ రెడ్డిలు సంతాపం ప్రకటించారు.

19న తెలంగాణ కేబినేట్ భేటీ

సిఎం కెసిఆర్ అధ్యక్షతన ప్రగతిభవన్‌లో సమావేశం

లాక్‌డౌన్...సడలింపులపైనే ప్రధానంగా చర్చ?

హైదరాబాద్,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): కరోనా నివారణ చర్యలు, లాక్‌డౌన్ పరిస్థితుల నేపథ్యంలో ఈ నెల 19న మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రగతి భవన్‌లో రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. కరోనా వ్యాప్తి నివారణకు తీసుకుంటున్న చర్యలు, లాక్‌డౌన్ అమలు తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం కట్టుదిట్టంగా అమలవుతున్న లాక్‌డౌన్‌ను మే 3వ తేదీ వరకు యథావిధిగా కొనసాగించడమా? లేక కేంద్ర ప్రభుత్వ ఆలోచన ప్రకారం ఏప్రిల్ 20 తర్వాత కొన్ని సడలింపులు ఇవ్వడమా? అనే అంశాలపై చర్చించి కేబినెట్ ఒక నిర్ణయం తీసుకోనుంది.

ఇప్పటికే తెలంగాణలో కరోనా కట్టడికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. మరోవైపు కరోనా క్వారంటైన్‌ను కఠినంగా అమలు చేస్తున్నారు. అలాగే సిఎం కెసిఆర్ ఎప్పటికప్పుడు పరిస్థితులను ఆరా తీయడమే గాకుండా సమీక్షిస్తున్నారు. ఈ లాక్‌డౌన్‌ను పొడిగించాలని తొలుత సూచన చేసింది కూడా సిఎం కెఇసార్ కావడం గమనార్హం. మొత్తంగా రాష్ట్రంలో కరోనా వైరస్ నియంత్రణకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్న విషయం విదితమే. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పటికప్పుడు వైద్యారోగ్య, పోలీసు శాఖలతో సమీక్షలు నిర్వహించి.. కరోనా నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశర చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలకు కూడా ప్రజలు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారు. ఏప్రిల్ 30 వరకు లాక్‌డౌన్ అమల్లో ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం వారం రోజుల క్రితం తేల్చిచెప్పిన విషయం విదితమే. అలాగే రాష్ట్రంలో ఎంతమందికైనా కరోనా వైరస్ పరీక్షలు నిర్వహించి, చికిత్స అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ముఖ్యమంత్రి ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం ఈ నెల 20 వరకు లాక్‌డౌన్ యథాతథంగా అమలవుతుందన్నారు. ఆ తరువాత పరిస్థితిని బట్టి మార్పులు, చేర్పులు చేసే అవకాశం ఉందని చెప్పారు. లాక్‌డౌన్ సమయంలో నిరుపేదలకు సాయం అందించే విషయంలో ప్రజాప్రతినిధులు చూపుతున్న చొరవ, ప్రజల సహకారం కొనసాగాలని సీఎం ఆకాంక్షించారు. లాక్‌డౌన్ అమలు, కరోనా నివారణకు తీసుకుంటున్న చర్యలు, వైరస్ సోకినవారికి అందిస్తున్న చికిత్స, పేదలకు సాయం, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు, కేంద్రం తాజాగా జారీచేసిన మార్గదర్శకాలు తదితర అంశాలపై సీఎం కేసీఆర్ బుధవారం ప్రగతిభవన్‌లో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు, వ్యాపారాలు, కూలీలకు పనులు కల్పించడం, హాట్‌స్పాట్ కాని ప్రాంతాల్లో లాక్‌డౌన్ సడలింపులను కేఈబినేట్‌లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే వివిధ జిల్లాల్లో తీసుకుంటున్న చర్యలను కూడా కేబినేట్ దృష్టికి తీసుకువచ్చే అవకాశం ఉంది. కరోనా వైరస్ సోకినవారి ఆధారంగా రాష్ట్రంలో ఇప్పటివరకు 259 కంటైన్మెంట్ జోన్లు ఏర్పాటుచేసి, కట్టుదిట్టంగా పర్యవేక్షిస్తున్నారు. వైరస్ వ్యాప్తిచెందకుండా కఠినచర్యలు తీసుకుంటున్నారు. రోగుల సంఖ్య లక్షకు పెరిగినా చికిత్స అందించే ఏర్పాట్లు చేశారు. వెంటిలేటర్లు, ఇతర వైద్యపరికరాలు, దవాఖానలు, పడకలు సిద్ధంగా ఉన్నాయని, డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. అయితే లాక్‌డౌన్ ఎత్తివేత ఎక్కడెక్కడ ఎలా అమలు చేయాలి...ఎవరెవరికి వెసలుబాటు కల్పించాలన్నది కేబినేట్ చర్చించి నిర్ణయం తీసుకోనుంది. పారిశుధ్య సిబ్బందికి, మున్సిపల్, గ్రామ పంచాయతీ ఉద్యోగులకు నగదు ప్రోత్సాహకాలను, వైద్య సిబ్బందికి 10 శాతం అదనపు వేతనాన్ని ఇప్పటికే చెల్లించారు. మొత్తంగా కేబినేట్ తీసుకునే నిర్ణయాల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.

కంటైన్మెంట్ ప్రాంతాల్లో కొనసాగుతున్న లాక్‌డౌన్

ఇళ్లనుంచి ఎవరూ బయటకు రాకుండా కట్టడి

అత్యవసరం అయితే ఇంటికే మందులు, కూరగాయాలు సరఫరా

హైదరాబాద్,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ జంటనగరాలు కరోనా రెడ్ జోన్ ప్రాంతాల్లో లాక్‌డౌన్ కఠినంగా అమలు చేస్తున్నారు. అదేపనిగా వీధుల్లోకి వస్తున్న ప్రజలను పోలీసులు నిలదీస్తున్నారు. కంచె దాటి బయటకు వెళ్లకుండా 24 గంటలు పర్యవేక్షిస్తున్నారు. ఇళ్ల వద్దకే నిత్యావసరాలు పంపిణీ చేస్తున్నారు.. అన్ని ఇళ్లలోని వారికి ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచి.. ఏ అవసరం ఉన్నా క్షణాల్లో స్పందిస్తున్నారు.. సిబ్బంది మాస్కులు, గ్లౌజులు ధరించి ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారు.. గతంలో పాజిటివ్ వచ్చిన వారి బంధువులు, సన్నిహితుల వివరాలను సేకరిస్తున్నారు. దగ్గు, జలుబు, గొంతునొప్పి, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే పీపీఈ కిట్లు ధరించి ఆస్పత్రులకు తరలిస్తున్నారు. సోడియం క్లోరైడ్ ద్రావణాన్ని పిచికారీ చేస్తున్నారు. ఈజోన్లను ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. మొత్తంగా కంటైన్మెంట్ జోన్లలో పోలీస్ ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ఆ ప్రాంతాలకు రాకపోకలను నిషేధించి కాలనీలకు వెళ్లే రహదారులను మూసేశారు. కంటైన్మెంట్ జోన్ నుంచి బయటకు రావాలన్నా.. బయట నుంచి లోపలకు వెళ్లాలన్నా కుదరడం లేదు. ఆ ప్రాంతానికి వెళ్లే అన్ని దారులు మూసివేయడంతో పాటు ప్రతి కదలికను పోలీసులు గమనిస్తున్నారు. మరోవైపు డ్రోన్ల ద్వారా పర్యవేక్షిస్తున్నారు. ఏదైనా అత్యవసరం అయితే సంబంధిత అధికారులకు ఫోన్ చేయాలని, నిత్యావసరాలు కావాలన్నా ఇళ్ల వద్దకే సరఫరా చేస్తామన్నారు. అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తుండగా ఆయా ప్రాంతాల్లోని ప్రజలు వారికి సహకరిస్తున్నారు. సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి గతంలో పాజిటివ్ నిర్ధారణ అయిన వారితో క్లోజ్ కాంటాక్ట్ వివరాలు సేకరిస్తున్నారు. 24 గంటల పాటు ఆయా ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచారు.

గతంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 2,3 మాత్రమే పాజిటివ్ కేసులు నమోదు కాగా ప్రస్తుతం ఆ సంఖ్య 15కు చేరింది. చంద్రగిరినగర్‌లో 5, సుభాష్‌నగర్‌లో 1, ఎస్ఆర్ నాయక్‌నగర్‌లో 1, అపురూప కాలనీలో 1, ప్రగతినగర్‌లో 2 కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. ఢిల్లీలోని నిజాముద్దీన్ సభకు వెళ్లిన సుభాష్‌నగర్‌కు చెందిన వ్యక్తితో క్లోజ్ కాంటాక్ట్ ఉన్న కళావతినగర్‌కు చెందిన ఓ వ్యక్తికి సైతం వైరస్ సోకింది. అతన్ని ఐసోలేషన్ ఆస్పత్రికి తరలించి కుటుంబ సభ్యులకు పరీక్షలు నిర్వహించగా నలుగురికి సైతం పాజిటీవ్‌గా తేలడంతో వారిని సైతం గాంధీ ఆస్పత్రికి తరలించారు.ఇదిలా ఉండగా ఆయా ప్రాంతాల్లో పాజిటీవ్ వచ్చిన వారితో పాటు కుటుంబ సభ్యులు, చుట్టుప్రక్కల వారిని పరిక్షించే సమయంలో వైద్య సిబ్బంది వద్ద కనీసం పిపిఈ కిట్లు, ఎన్-95 మాస్కులు కూడా అందుబాటులో లేవు. కేవలం సాధారణ మార్కులతోనే వైద్యాధికారులు పని చేస్తున్నారు. బృందాలుగా విడిపోయి ఇంటింటి సర్వే చేస్తు వ్యాధి లక్షణాలు ఉంటే వెంటనే వారిని 108లో గాంధీ ఆస్పత్రికి తరలిస్తున్నారు. దాదాపుగా 8000 వేల గృహాలను సర్వే చేశారు. పాజిటీవ్ కేసులు నమోదైన ప్రాంతాల్లో చుట్టూ ఉన్న వంద ఇళ్లను కట్టడి చేసి రాకపోకలను నిషేదించారు.

ఎలా ఉన్నారు బ్రదర్..

కంటైన్‌మెంట్ ప్రాంతాల్లో కెటిఆర్ పలకరింపులు

హైదరాబాద్,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): నమస్తే భాయ్ ఎలా ఉన్నారంటూ నగరంలోని పలుప్రాంతాల్లో ప్రజలను మంత్రి కెటిఆర్ పలకరించారు. మీ పిల్లలు ఎట్లున్నరు.. అందరూ బావున్నామ్ సార్.. కేసీఆర్ దయవల్ల, ఆ దేవుడి దయవల్ల అందరం బాగున్నాం అంటూ అవతలి నుంచి సమాధానం. ఇంట్లోనే ఉంటున్నారు గదా?.. పాలు, కూరగాయలు, మెడిసిన్ అన్నీ వస్తున్నాయా?. అంటూ మంత్రి కేటీఆర్ పలకరింపు అందరినీ సంతోష పరిచాయి. ఖైరతాబాద్, ఆసిఫ్‌నగర్ ఏరియాల్లోని కంటైన్‌మెంట్ జోన్లలో మంత్రి కేటీఆర్ ఆకస్మిక పర్యటన చేశారు. ఆ ప్రాంతాల్లోని ప్రజల ఇబ్బందులను కేటీఆర్ తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక దూరం పాటించాలని ప్రజలకు కేటీఆర్ సూచించారు. ప్రభుత్వ విధానాలకు ప్రజలందరూ సహకరించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. మరికొన్ని రోజులు ఓపిక పడితే బయటపడతాం అంటూ ఊరడించారు. ఎవరు కూడా ఇల్లు వదిలి రావద్దన్నారు. కరోనా వైరస్‌పై భయాందోళన అవసరం లేదని చెప్పారు. నిత్యావసరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇళ్లలోనే ఉండి లాక్‌డౌన్‌కు సహకరించాలని మంత్రి సూచించారు. ఈ పర్యటనలో పారిశుద్ధ్య, వైద్య సిబ్బందితో మాట్లాడి కేటీఆర్ వివరాలు తెలుసుకున్నారు.

కంటైన్‌మెంట్ జోన్లలో ప్రజలకు ఇబ్బందులు రావద్దు

కరోనా వైరస్ నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుంది. కరోనా పాజిటివ్ కేసులు అధికంగా నమోదైన ప్రాంతాలను అధికార యంత్రాంగం.. కంటైన్‌మెంట్ జోన్లుగా గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. కరోనా వైరస్ వ్యాప్తిని ఎక్కడికక్కడ నియంత్రించేందుకు ప్రకటించిన కంటైన్‌మెంట్ జోన్‌లలో స్థానిక ప్రజలకు ఇబ్బంది కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అర్వింద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఒక పాజిటివ్ కేసుగుర్తించిన ప్రాంతాన్నికూడా కంటైన్‌మెంట్ జోన్‌గా ప్రభుత్వం ప్రకటిస్తున్నందున తదనుగుణంగా బారికేడింగ్, ఇతర చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. గురువారం జీహెచ్ఎంసి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నగరంలో ఏర్పాటు చేసిన కంటైన్‌మెంట్ జోన్లలో చేపట్టిన పనుల గురించి కమిషనర్ లోకేష్‌కుమార్, అదనపు కమిషనర్ సంతోష్, సిసిపి దేవేందర్‌రెడ్డితో చర్చించారు. కంటైన్‌మెంట్ జోన్లలో సర్వేలెన్స్ టీమ్స్ నిర్వహిస్తున్న ఫీవర్ సర్వే, అనుమానిత కేసులకు ప్రాథమిక నిర్ధారణ పరీక్షలు జరిపేందుకు తీసుకుంటున్న చర్యలను, జాగ్రత్తలను గురించి వాకబు చేశారు. అలాగే ఆయా జోన్ల పరిధిలో ఉన్న ప్రజలకు నిత్యావసరాలకు ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలతో జీహెచ్ఎంసి సిబ్బంది ద్వారా అందించాలని సూచించారు. కంటైన్‌మెంట్ జోన్లలో నియమించిన నోడల్ టీమ్, సర్వేలెన్స్ టీమ్స్, సర్కిల్ స్థాయిలో సబ్‌లెవెల్స్ టీమ్‌లు , ఆయా టీమ్‌లు రోజువారీగా నిర్వహిస్తున్న విదులను చెక్‌లిస్ట్ ప్రకారం మానిటరింగ్ చేయాలని అర్వింద్‌కుమార్‌అధికారులను ఆదేశించారు. కంటైన్‌మెంట్ జోన్లలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, సర్వేలెన్స్ టీమ్స్, క్రిమిసంహారక స్ప్రేచేస్తున్న టీమ్స్‌కు రక్షణ పరికరాలు అందజేసినట్టు కమిషనర్ లోకేశ్ కుమార్ వివరించారు. అన్ని విభాగాల నోడల్ అధికారులతో రెగ్యులర్‌గా మానిటరింగ్ చేస్తున్నట్టు తెలిపారు.

టాలీవుడ్ కార్మికులను ఆదుకునే యత్నం

చిరును అభినందించిన బిగ్ బి

హైదరాబాద్,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ వలన దినసరి వేతనం పొందే కార్మికుల ఇబ్బందులని దృష్టిలో ఉంచుకొని టాలీవుడ్ పరిశ్రమ చిరంజీవి నేతృత్వంలో కరోనా క్రైసిస్ ఛారిటీ మనకోసంని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ ఛారిటీకి సినీ పరిశ్రమకి చెందిన హీరోలు బాలకృష్ణ, ప్రభాస్, మహేష్, ఎన్టీఆర్, రామ్ చరణ్, తదితర హీరోలతో పాటు టెక్నిషియన్స్, నిర్మాతలు, దర్శకులు తమ వంతు విరాళాలు అందజేసారు. ఆ విరాళాలతో సినీ కార్మికులని ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారు.

మంగళవారం రోజు వెయ్యి మంది సినీ కార్మికులకి ఛారిటీ తరపున నిత్యావసరాలు అందించినట్టు ఇటీవల చిరంజీవి చెప్పుకొచ్చారు. అయితే టాలీవుడ్ సినీ పరిశ్రమలో నిత్యం జరుగుతున్న సహాయ కార్యక్రమాలకి సంబంధించి తెలుసుకున్న అమితాబ్ .. చిరంజీవికి ఫోన్ చేసి అభినందించారు. అందుకు సంతోషించిన చిరు ఈ యజ్ఞంలో తనతో కలిసి పని చేస్తున్న తమ్మారెడ్డి భరద్వాజ, ఎన్.శంకర్, మెహర్ రమేష్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

వాహన,ఆరోగ్య బీమా పాలసీలదారులకు ఊరట

పునరుద్ధరణ గడువు మే15 వరకు పొడిగింపు

ఆర్థికమంత్రిత్వ శాఖ ఆదేశాల

న్యూఢిల్లీ,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారి కట్టడికి లాక్‌డౌన్ అమలవుతున్న క్రమంలో థర్డ్ పార్టీ వాహన, ఆరోగ్య బీమా పాలసీదారులకు కేంద్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. ఆయా బీమా పాలసీల గడువును మే 15వరకూ పొడిగించినట్టు ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. గ్రేస్ పిరియడ్‌లో బీమాదారులకు బీమా కవరేజ్‌తో పాటు క్లెయిమ్స్‌ను పరిష్కరించాలని బీమా కంపెనీలకు ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచించింది. మార్చి 25 నుంచి మే 3 మధ్య గడువు ముగియనున్న థర్డ్‌పార్టీ వాహన, ఆరోగ్య పాలసీలకు ఈ వెసులుబాటును వర్తింపచేస్తారు. కాగా ఏప్రిల్ 14 వరకూ విధించిన తొలి విడత లాక్‌డౌన్ సందర్భంగా కూడా పాలసీ పునరుద్ధరణ గడువును పొడిగిస్తూ ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. వాహన, బీమా పాలసీల పునరుద్ధరణ గడువును పొడిగిస్తున్నట్టు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ట్వీట్ చేసిన క్రమంలో అందుకు అనుగుణంగా ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

బాలీవుడ్ నటుడు రంజిత్ మృతి

సంతాపం వ్యక్తం చేసిన పరిశ్రమ

ముంబై,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): బందిపోట్ క్వీన్', 'బాతోన్ బాతోన్ మేన్', 'ఖుబ్సూరత్', 'మిస్సిస్సిప్పీ మసాలా' వంటి సినిమాలతో ప్రేక్షకులని అలరించిన బాలీవుడ్ నటుడు రంజిత్ చౌదరి(65) కన్నుమూశారు.

కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బుధవారం మరణించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. నటుడిగానే కాకుండా రచయితగాను ఆయన పనిచేశారు. హృషికేష్ ముఖర్జీ దర్శకత్వంలో రేఖ, రాకేష్ రోషన్ 'ఖూబ్‌సూరత్' సినిమాలో నటుడిగా మంచి పేరు తెచ్చుకున్నాడు. అమెరికా టీవీ సిరీస్ 'ప్రిజన్ బ్రేక్'లో డాక్టర్ మార్విన్ గుడాట్ పాత్రలో రెండు ఎపిసోడ్‌లో నటించారు.

దూరదర్శన్‌తో పాటు పలు టీవీ సీరియల్స్‌లో రంజిత్ నటించారు. ఆయన మృతిపై బాలీవుడ్, హాలీవుడ్ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలియజేశారు. బాలీవుడ్ హీరో రాహుల్ కన్నా, దర్శకురాలు దీప మెహతా, పూర్ణ జగన్నాథన్‌లు ట్విటర్‌లో రంజిత్‌కి నివాళులు అర్పించారు.

కరోనాను వూహాన్ ల్యాబ్‌లో సృష్టించలేదు

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటనను వెల్లడించిన చైనా

బీజింగ్,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): ప్రపంచ దేశాలు, ఆర్థిక వ్యవస్థల్లో అల్లకల్లోలం రేపిన కరోనా మహమ్మారిని చైనాలోని ఓ ల్యాబ్‌లో సృష్టించారనేందుకు ఎలాంటి ఆధారాలు లేవని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) స్పష్టం చేసిందని చైనా విదేశాంగ శాఖ గురువారం పేర్కొంది. 2019 చివరిలో ప్రాణాంతక వైరస్‌ను గుర్తించిన వుహాన్ ప్రాంతంలోని ఓ లేబొరేటరీలో కరోనా వైరస్‌ను పుట్టించారన్న ఆరోపణలను ప్రస్తావిస్తూ చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి జో లిజన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్‌ను ల్యాబ్‌లో సృష్టించలేదని డబ్ల్యూహెచ్ఓ అధికారులు పలుమార్లు చెప్పారని గుర్తుచేశారు.కాగా కరోనా వైరస్‌ను చైనాలోని వుహాన్ ల్యాబ్‌లో సృష్టించారా అనే అంశాన్ని తమ ప్రభుత్వం నిగ్గుతేల్చేందుకు ప్రయత్నిస్తోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం పేర్కొన్నారు. వైరస్‌పై తమకు తెలిసిన అంశాలతో చైనా నిజాయితీగా ప్రపంచం ముందుకు రావాలని అగ్రరాజ్య విదేశాంగ మంత్రి మైక్ పాంపియో కోరారు. ఇక, ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకూ 20,94,839 కరోనా కేసులు నమోదవగా, 1,35,569 మందిని ఈ మహమ్మారి బలితీసుకుంది. 5,20,000 మంది కరోనా పాజిటివ్ రోగులు కోలుకున్నారు.

దక్షిణకొరియాలో అధికార పార్టీ ఘన విజయం

న్యూఢిల్లీ,ఏప్రిల్16: దక్షిణకొరియా జాతీయ అసెంబ్లీ (పార్లమెంట్)

నేటినిజం
శుక్రవారం 17-4-2020

సర్వవేదానుసారం - 'ఓం'కారనాదం..

తేదాలు ఉపనిషత్తులు ఓంకారాన్ని తపస్సుగా,ధ్యానంగా ఘోషిస్తున్నాయి. ఓంకారాన్ని సాధన చేయండని ప్రేరేపిస్తున్నాయి. ఓం స్మర, ఓం స్మర ఓంకారాన్ని స్మరించమని యజుర్వేదమా దేశించింది. ఓంకారాన్ని స్మరించడం వలన, కీర్తించడంవలన, జపించడం వలన, శ్రవణం చేయడం వల్ల మానవుడు పరమాత్మను పొంది తీరుతాడని అందువల్ల ఓంకార పరాయణువు కమ్మని శాస్త్రాలు శాసిస్తున్నాయి. ప్రణవాన్ని ఉపాసించడం వలన పరమాత్మ సాక్షాత్కరిస్తుందని వేదాలు చెబుతున్నాయి. ఓంకారోపాసన మృత్యు విముక్త చేసి పరమేశ్వర సాక్షాత్కారం కలిగిస్తుంది. ఓంకారోపాసకునికి ఐహికముష్మికములన్నీ సిద్ధిస్తున్నాయి. ఓంకారోపాసన వలన పరమానందాన్ని పొందవచ్చు. ఓంకారోపాసకుని ప్రతి అవయవంలోనూ శక్తి నిక్షేపముంది కాబట్టి శత్రువులెవరు అతనిని ఎదరించడానికి సాహసించరు. ఒకవేళ సాహసంతో ఎదిరిస్తే నశించి తీరుతారు. ఓ మహాత్మా! జీవితమంతా ఓంకారాన్ని ధ్యానించువారే లోకాన్ని చెందుతున్నారని తెలియచెప్పవలసిందని సత్యకాముడు పిప్పలాద మహర్షిని అడిగాడు. అపుడు మహర్షి ఓ సత్యకామా! ఈ ఓంకారము పరబ్రహ్మము. అపరబ్రహ్మము ఇదే! దీని తత్వాన్ని తెలుసుకున్నవారు పరమాత్మను పొందుతున్నారు. ఒక మాత్ర కాలంలోనే ఉచ్చరించే ఓంకారాన్ని ధ్యానించే వారు అచిరకాలంలో భూతలంలో కనిపిస్తున్నారు. ఋగ్వేదం లోని ఋక్కులు అతన్ని మానవజన్మలోనే పుట్టిస్తుంటాయి. అతడు బ్రహ్మ చర్యాన్ని పాటించడం వలన మహామహిమ కలవాడగుచున్నాడు.రెండు మాత్రల కాలంలో ఓంకారాన్ని ధ్యానించునట్లైన చంద్రలోకాన్ని చేరుతున్నాడు. యజుర్వేద మంత్రాలు వారినక్కడికే కొనిపోతున్నాయి. వారక్కడ సమస్త భోగాలను అనుభవించి మరల భూలోకాన్ని చేరుతున్నాడు. మూడు మాత్రల కాలంలో ఉచ్చరించే ఓంకార పరమేశ్వరుని నిరంతరం ధ్యానించేవారు తోజోమయమయిన సూర్యలోకాన్ని చేరుతున్నారు. కుబుసాన్ని విడచిన పామువలె సమస్త పాప విముక్తులై సామవేద సాతు శాస్త్రాలతో బ్రహ్మ లోకాన్ని పొందుతున్నాడు. ఇలా ఓంకారంలోని మూడు మాత్రలు పరస్పరం సంబంధాన్ని కలిగి ఉంటాయి. ఇటువంటి ఓంకారాన్ని దృఢసంకల్పంతో ధ్యానించినంతనే పరమేశ్వరుణ్ణి చేరుతున్నారు.ఓంకారం నుండి మంగళ ప్రదనాదం వెలువడుతుంటుంది. ఓంకారం శాశ్వత బ్రహ్మము. దాని ప్రభావాన్ని స్పష్టపరిచేది ప్రపంచమే! ఓంకారంతో సామగానం చేస్తున్నారు. ఓంకారాన్ని ఉచ్చరిస్తూ దర్శనాది శాస్త్రాలు చదువుతున్నారు. ఓం అంటూ అధ్వంస్యపుప్రతిగిర మంత్రాన్ని ప్రారంభిస్తున్నాడు. ఓం అనే ప్రేషతో బ్రహ్మ యజ్ఞాన్ని ప్రారంభించడానికి అనుమతి ఇస్తున్నాడు. ఓంకారాన్ని ఉచ్చరిస్తూ వేదాధ్యయాన్ని ఆరంభించే బ్రాహ్మణుడు ఓంకార ప్రభావంతో పరబ్రహ్మను పొందుతున్నాడని, చేరుకోగలుగుతున్నాడని తైత్తిరీయ శిక్షావల్లి చెబుతూంది. పవిత్రాత్మలయిన ఓంకార సంబంధమయిన జ్ఞానమునకు విరుద్దాలైన విజ్ఞానమంతా తిరస్కరించదగినదే అన్నాడు శ్రీరామతీర్థస్వామివారు. ఇది వాఙ్మయమే కాకుండా ఎందరో మహాత్ములను సందర్భానుసారంగా సృష్టించగలిగినది..

నిజాలు దాచేస్తున్న చైనా

హైదరాబాద్, ఏప్రిల్ 16:వారి సంఖ్య ఇప్పటికే లక్షన్నరకు చేరువవుతోంది. లాక్‌డౌన్‌తో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోంది. అయినా ఇవ్వటికీ ఫైరన్ కంట్రోల్ కాకపోగా...మరణాలు మాత్రం ఆగడం లేదు. అయితే ఈ వైరస్ చైనాలో ఎలా పుట్టింది..అక్కడ ఎలా కంట్రోల్ చేశారన్నదానికి సమాధానం రావడం లేదు. మిగతా దేశాలతో పోలిస్తే చైనాలో ఏం జరుగు తుందో మిగతా ప్రపంచానికి తెలియడం లేదు. కమ్యూనిస్ట్ దేశంలో ఏం జరిగినా బయటకు తెలియనివ్వరు. ప్రపంచం సంక్షోభం అంచున నిలుచున్నా చైనా మాత్రం గుంభనంగానే ఉంటోంది. కరోనా వైరస్ వ్యాప్తి, నివారణకు అనుసరించిన వ్యూహాలను ప్రపంచంతో పంచుకోవడం లేదు. దీంతో ఇప్పుడు చైనాపై అగ్రరాజ్యం అమెరికా అక్కసు వెళ్లగక్కుతోంది. కరోనా వూహాన్‌లో ఎలా పుట్టిందన్న అనుమానాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముందునుంచీ వ్యక్తం చేస్తున్నారు. ఇది జంతువులు లేదా పక్షుల నుంచి వ్యాప్తి చెందిందా అన్నదానిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. లేదా ల్యాబ్‌లో ఉత్పత్తి చేశారా అన్నది కూడా అనుమానంగా మారింది. చైనా పెంపుడుగా భావిస్తున్న కరోనా వైరస్ వల్ల ప్రపంచవ్యాప్తంగా లక్షా 20 వేల మంది మరణించారు. దాదాపు 20 లక్షల మందికి ఆ వైరస్ సంక్రమించింది. కానీ ఇప్పటి వరకు ఆ వైరస్ సోర్స్ ఏంటో తెలియలేదు. చైనాలోని వుహాన్‌లో తొలి కేసులు నమోదు అయినా.. ఇంతకీ ఆ వైరస్ ఎలా పుట్టిందో శాస్త్రవేత్తలు కూడా చెప్పలేకపోతున్నారు. సహజసిద్ధంగా ఆ వైరస్ జంతువుల నుంచి వ్యాపించిందా లేక వుహాన్ ల్యాబ్‌లో దాన్ని తయారు చేశారా అన్న అనుమానాలు బలంగా వ్యక్తం అవుతూనే ఉన్నాయి. వుహాన్‌లో ఉన్న బీఎస్ఎల్-4 ల్యాబ్‌లో ఆ వైరస్ పుట్టినట్లు కొన్ని రూమర్లు చెక్కర్లు కొడుతున్నాయి. ఇటీవల అమెరికాకు చెందిన ఫాక్స్ మీడియా ఓ కథనాన్ని ప్రసారం చేసింది. దాంట్లో వుహాన్ ల్యాబ్‌లోనే ఆ వైరస్ పుట్టినట్లు కథనాన్ని ప్రసారం చేశారు. చాలావరకు అమెరికన్లు ఇదే అనుమానాలతో ఉన్నట్లు ఆ కథనంలో పేర్కొన్నారు. కానీ అది సహజసిద్ధమైన వైరస్ అని తేల్చారు. అయితే బుధవారం వైట్‌హౌజ్‌లో జరిగిన మీడియా సమావేశంలో.. ఫాక్స్ రిపోర్టర్ జాన్.. అధ్యక్షుడు ట్రంప్‌ను వుహాన్ ల్యాబ్ గురించి ప్రశ్నించారు. వుహాన్‌లో ఉన్న వైరాలజీ ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో.. వైరస్ ఓ ఇంటర్నీకి సోకిందని, ఆ తర్వాత ఆ రీసర్చ్ స్కాలర్ నుంచి ఆ వైరస్ వుహాన్ మార్కెట్లో ఉన్న తన బాయ్‌ఫ్రెండ్‌కు వ్యాపించినట్లు ఫాక్స్ కథనం చెబుతోంది. దీని గురించి రిపోర్టర్ జాన్.. ట్రంప్‌ను అడిగారు. వైరాలజీ ల్యాబ్‌లో పటిష్టమైన చర్యలు తీసుకోకపోవడం వల్ల వైరస్ బయటకు పొక్కినట్లు కొన్ని వర్గాల ద్వారా తెలుస్తోందని రిపోర్టర్ తెలిపారు.వుహాన్ వైరాలజీ ల్యాబ్ గురించి చాలా వరకు కథనాలు వింటున్నామని, కానీ అవన్నీ కొన్నివర్గాల ద్వారా తెలుస్తోందని, దీనిపై పూర్తి విచారణ చేపడుతామని ట్రంప్ సమాధానం ఇచ్చారు. చైనా దేశాధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ల్యాబ్ గురించి చేసిన చర్చను తానేమీ చెప్పదలుచుకోలేదన్నారు. ల్యాబ్ గురించి జరిగిన చర్చను ఇప్పుడు చెప్పడం సరైంది కాదని ట్రంప్ అన్నారు. జీవాయుధాన్ని తయారు చేయాలన్న ఉద్దేశంతో వుహాన్ ల్యాబ్‌లో వైరస్‌ను సృష్టించలేదని ఫాక్స్ తన కథనంలో పేర్కొన్నది. కానీ వైరస్‌ల నియంత్రణలో అమెరికాతో సమానంగా ఉన్నామన్న సంకేతాన్ని ఇచ్చే ఉద్దేశంతో చైనా ప్రభుత్వం వుహాన్ ల్యాబ్‌లో పరీక్షలు చేపట్టినట్లు కథనంలో వివరించారు. పరిశోధశాలలో సరైన సేఫ్టీ ప్రోటోకాల్ లేకపోవడం వల్ల వైరస్ వ్యాప్తి చెందినట్లు తెలుస్తోందని పేర్కొన్నది. వుహాన్ వైరాలజీ ల్యాబ్‌లో ఎటువంటి వైరస్‌ను తయారు చేయలేదని గత ఫిబ్రవరిలో చైనా స్పష్టం చేసింది.

భూమండలం మొత్తం కరోనా వైరస్‌తో వణికిపోతోంది. ప్రాణాంతక వైరస్‌ను కట్టడిచేయడానికి ఇప్పటికే అన్ని దేశాలు లాక్‌డౌన్ పాటిస్తుండడంతో భూమ్మీద సగం జనాభా ఇళ్లకే పరిమితమయ్యారు. దీంతో రవాణా, వాణిజ్య, పారిశ్రామిక రంగాలతో పాటు ఎన్నో ఉపాధి రంగాలు మూతబడ్డాయి. ఇలాంటి విపత్కర పరిస్థితులు పోయి సాధారణ జనజీవనం కొనసాగాలంటే కొవిడ్ 19కు వ్యాక్సిన్ కనుగొనడం ఒకటే మార్గమని ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ అభిప్రాయపడ్డారు. ఐక్యరాజ్య సమితిలో భాగస్వామ్యమైన సుమారు 50 అఫ్రికా దేశాలతో ఆంటోనియో మాట్లాడారు. కరోనాను నివారించాలంటే సరైన మందు కనుగొనడం ఒకటే మార్గమని చెప్పారు. దాని వల్ల లక్షల మంది జీవితాలతో పాటు లక్షల కోట్ల డబ్బును ఆదా చేయొచ్చని చెప్పారు. 'కొవిడ్ 19కు సరైన వ్యాక్సిన్ కనుగొంటేనే ప్రపంచం తిరిగి కోలుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ మందును త్వరగా కనుగొనాలని, అది విశ్వవ్యాప్తంగా అందరికీ ఉపయోగ పడేలా ఉండాలని తెలిపారు. 2020 చివరి నాటికి కరోనా వ్యాక్సిన్‌ను కనుగొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తంగా లాక్‌డౌన్÷-తో కంట్రోల్‌లో వస్తోంది. ఈ దశలో ఐక్యరాజ్యసమితి, ప్రపంచ ఆరోగ్య సంస్థలు చైనా నుంచి వివరాలు రాబట్టాలి. ప్రపంచానికి నిజాలు చెప్పే బాధ్యతల నుంచి చైనా తప్పించు కోజాలదు. ఎప్పటికైనా మిగతా ప్రపంచం అంతా దీనిపై ఆరా తీయక మానదు. అప్పుడు చైనా నిజాలను దాచిపెట్టలేదు.

తెలంగాణ ప్రజలకు మాత్రమే జవాబుదారీ తనంగా ఉంటాం

మహబూబాబాద్ , ఏప్రిల్ 16: : కరోనా వైరస్ కట్టడి కోసం లాక్ డౌన్ అమలవుతున్న సమయంలో విపక్షాలు చేసే విమర్శలపై మంత్రి సత్యవతి రాథోడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శవాలపై పేలాలు ఏరుకుంటూ, అవాకులు, చెవాకులు మాట్లాడే ప్రతిపక్షాలకు సమాధానం చెప్పాల్సిన పనిలేదన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు మాత్రమే జవాబుదారితనంగా ఉంటుందని, ప్రతి కష్టంలో వారికి అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. మహబూబాబాద్ లోని స్వగ్రామం గుండ్రాతిమడుగులో మీడియా ప్రతినిధులకు మాస్క్ లు, శానిటైజర్లు, నిత్యావసరాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఈ రాష్ట్రానికి ఆదాయాన్నిచ్చే పక్కా ప్రణాళిక రూపొందించుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు వెళ్తున్నారని చెప్పారు. ఈ కష్ట కాలంలో కూడా రైతులు, నిరుపేదల ఇబ్బందులు పడొద్దని, మొక్కలు, వరి ధాన్యం కొనుగోలు కోసం 30వేల కోట్ల రూపాయలను కేటాయించారంటే వారి పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈ రాష్ట్రానికి వచ్చే ఆదాయం ఏం చేస్తున్నారో అఖిల పక్ష సమావేశం పెట్టి చెప్పాలని ప్రశ్నించే ప్రతిపక్షాలకు ఇది కనిపించడం లేదా ? అని ప్రశ్నించారు. ఈ కరోనా వైరస్ కట్టడి సమయంలో ఈ ప్రాంతం ప్రజలను, ఇక్కడకు వచ్చిన వలస కూలీలను బిడ్డల్లా, బంధువుల్లా చూసుకుంటున్న ప్రభుత్వం తమదన్నారు. వారికి అన్ని వసతులు కల్పిస్తున్నామని, ఈ ప్రభుత్వంలోని ప్రతి పైసా వారికి అందేటట్లు చూస్తున్నామన్నారు.

ఈ ఎండా కాలంలో కూడా మహబూబాబాద్ లో, డోర్నకల్ నియోజక వర్గంలో చెరువులు అలుగు పోస్తున్నాయంటే దానికి కారణం సిఎం కేసిఆర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా ప్రజలకు ఇచ్చిన మాటను ఏడాది తిరగకుండా అమలు చేసి చూపిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ కు కూడా విత్తనాలు తయారు చేసుకునేందుకు నీళ్లు పుష్కలంగా ఉన్నాయన్నారు. విపత్కర పరిస్థితుల్లో పనిచేసే మీడియా ప్రతినిధులు వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తప్పక పాటించాలని మంత్రి కోరారు.

కరోనా వైరస్ వ్యాప్తి నియంత్రణలో మీడియా అందిస్తున్న సేవలు నిరుపమానమని కొనియాడారు. కరోనా భారినుంచి ప్రజలు తమను తాము కాపాడుకునేందుకు, కరోనా విలయ తాండవం ఎలా ఉందో తెలుసుకునేందుకు మీడియా అందించే సమాచారం ఎంతో ఉపయోగకరమైందన్నారు. కరోనా కట్టడిలో సామాజిక దూరం పాటిస్తూ, స్వీయ నియంత్రణ ద్వారా ఈ వైరస్ వ్యాప్తి చెందకుండా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కుమారి అంగోతు బిందు, స్థానిక జడ్పీటీసి బండి వెంకట్ రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కరోనా వ్యాక్సిన్‌తోనే సంక్షోభానికి తెర

ప్రపంచం కోలుకోవాలంటే ఇదొక్కటే మార్గం
ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ గుటెర్రస్ అభిప్రాయం

జెనీవా,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): కొవిడ్ 19కు సరైన వ్యాక్సిన్ కనుగొంటేనే ప్రపంచం తిరిగి కోలుకునే అవకాశం ఉందని ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ అభిప్రాయపడ్డారు. అంటే దీంతో ఎంతగా ప్రపంచం విలవిల్లాడుతుందో.. ఎంతగా ఆర్థికంగా దెబ్బతిందో అర్థం చేసుకోవచ్చు. భూమండలం మొత్తం కరోనా వైరస్‌తో వణికిపోతోంది. ప్రపంచవ్యాప్తంగా 20 లక్షల మందికిపైగా వైరస్ బారిన పడ్డారు. అందులో 1,30,000 మందికిపైగా మృతిచెందారు. ప్రాణాంతక వైరస్‌ను కట్టడిచేయడానికి ఇప్పటికే అన్ని దేశాలు లాక్‌డౌన్ పాటిస్తుండడంతో భూమ్మీద సగం జనాభా ఇళ్లకే పరిమితమయ్యారు. దీంతో రవాణా, వాణిజ్య, పారిశ్రామిక రంగాలతో పాటు ఎన్నో ఉపాధి రంగాలు మూతబడ్డాయి. ఇలాంటి విపత్కర పరిస్థితులు పోయి సాధారణ జనజీవనం కొనసాగాలంటే కొవిడ్ 19కు వ్యాక్సిన్ కనుగొనడం ఒకటే మార్గమని ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ అభిప్రాయ పడ్డారు. ఐక్యరాజ్య సమితిలో భాగస్వామ్యమైన సుమారు 50 అఫ్రికా దేశాలతో ఆంటోనియో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనాను నివారించాలంటే సరైన మందు కనుగొనడం ఒకటే మార్గమని చెప్పారు. దాని వల్ల లక్షల మంది జీవితాలతో పాటు లక్షల కోట్ల డబ్బును ఆదా చేయొచ్చని చెప్పారు. 'ఈ మందును త్వరగా కనుగొనాలని, అది విశ్వవ్యాప్తంగా అందరికీ ఉపయోగపడేలా ఉండాలని తెలిపారు. 2020 చివరి నాటికి కరోనా వ్యాక్సిన్‌ను కనుగొనాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ మహమ్మారిని ఎదుర్కోడానికి మార్చి 25న తాను 2 బిలియన్ డాలర్ల విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తే, అందులో 20 శాతం మేర సేకరించినట్లు ఆంటోనియో వెల్లడించారు. అలాగే ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా ఐక్యరాజ్య సమితి 47 ఆఫ్రికా దేశాల్లో కరోనా పరీక్షలు జరిపించడానికి సన్నద్ధమైందని స్పష్టంచేశారు. కరోనా మహమ్మారి పరిణామాలను తగ్గించడానికి పలు దేశాలు చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. విపత్కర పరిస్థితుల్లో వ్యాపార సంస్థలు రిటర్నులు దాఖలు చేయడానికి ఉగాండా ఎక్కువ సమయం ఇచ్చిందని చెప్పారు. అలాగే ఉపాధి కోల్పోయిన వారికి నమిబియా ప్రభుత్వం అత్యవసర ఆదాయం ప్రకటించిందని తెలిపారు. ఇక కేప్ వెర్డే ప్రజలకు ఆహార సదుపాయల్ని కల్పిస్తుందని, ఈజిప్ట్.. పరిశ్రమల పన్నును తగ్గించిందని వివరించారు.

ఇంట్లోనే ఉండండి..కరోనాను తరిమి కొట్టండి
-వీడియో షేర్ చేసిన ఎంపి, నటి హేమమాలిని

లక్నో,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ.. ఇంటి లోపలే ఉండి ప్రతిఒక్కరు లాక్‌డౌన్‌కు సహకరించాలని బాలీవుడ్ నటి, మధుర పార్లమెంటు సభ్యురాలు హేమమాలిని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాగా కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో దేశంలో లాక్‌డౌన్ అమలవుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో స్వీయ నిర్భంధంలో ఉన్న హేమ లాక్‌డౌన్‌కు సహకరించాలంటూ వీడియో ద్వారా సందేశాన్నిచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఆమె ట్విటర్‌లో బుధవారం షేర్ చేశారు. ప్రస్తుతం 'భారతమాత కరోనా మహమ్మారి కారణంగా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. మీరంతా దేశంలో పుట్టి.. పెరిగిన పౌరులు. కాబట్టి ప్రభుత్వ ఆదేశాలను పాటించడం పౌరులుగా అది మన కర్తవ్యం. ఏ మతానికి, జాతికి చెందిన వారైనా ఇంటి లోపలే ఉండటం ముఖ్యం. దీనివల్ల కోవిడ్-19 వ్యాప్తిని అరికట్టవచ్చు. కరోనాపై లాక్‌డౌన్ ద్వారా గెలిచి మన భారతమాతను కాపాడుకుందాం. ఇందుకోసం దేశ పౌరులంతా ఇంకా కొన్ని రోజులు ఇంట్లోనే ఉండండి... కోవిడ్-19 బారినుంచి దేశాన్ని సంరక్షించండి' అంటూ ఆమె పిలుపునిచ్చారు. కాగా కరోనా వైరస్ మహమ్మారి తీవ్రత రోజురోజుకు పెరిగిపోతున్న కారణంగా లాక్‌డౌన్‌ను మే 3 వరకు పొడిగించిన సంగతి తెలిసిందే. లాక్‌డౌన్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రధాని మోదీ పిలుపు నిచ్చారు.

ఎటిఎంల లావాదేవీలపై చార్జీల ఎత్తివేత
-ప్రకటించిన ఎస్‌బిఐ

ముంబై,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): అతిపెద్ద దేశీయ ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్‌బీఐ తన కస్టమర్లకు శుభవార్త చెప్పింది. ఏటీఎం కార్డు లావాదేవీలపై సర్వీసు ఛార్జీలను ఎత్తివేస్తున్నట్టు ప్రకటించింది. కరోనా వైరస్ విస్తరణ, లాక్‌డౌన్, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది. తాజా నిర్ణయం ప్రకారం ఎన్నిసార్లయినా డబ్బులను ఏటీఎంల నుంచి విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు ఖాతాదారులకు లభించింది. వీటికి అదనంగా ఎలాంటి సర్వీస్ ఛార్జీలను వసూలు చేయబోమని బ్యాంకు తెలిపింది. అంతేకాదు ఎస్ బీఐ ఏటీఎంలు మాత్రమే కాకుండా ఏ ఇతర బ్యాంకుల ఏటీఎంల నుంచి డబ్బులు డ్రా చేసినా ఎలాంటి ఛార్జీలు ఉండవని ప్రకటించింది. ఈ వెసులుబాటు ఈ ఏడాది జూన్ 30వ తేదీ వరకు ఉంటుందని ట్విటర్ వేదికగా ఎస్‌బీఐ ప్రకటించింది.

నటుడు లారెన్స్ ఉదారత
-కరోనా విరాళంగా 3కోట్లు అందచేత

చెన్నై,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): ఎంతో సామాజిక స్పృహ ఉన్న నటుడు లారెన్స్ మరోమారు ఉదారత చాటుకున్నారు. విపత్కర పరిస్థితులలో తన వంతు సాయాన్ని అందించడానికి ఎప్పుడు ముందు ఉండే లారెన్స్ కరోనా మహమ్మారిని కట్టడి చేసేందుకు ఇటీవల మూడు కోట్ల విరాళాన్ని అందించాడు. ఇందులో సింహభాగం తన సొంత ఊరు రోయపురంలో కార్మికులు, రోజువారీ కూలీలకు అండగా నిలిచేందుకు రూ.75 లక్షలు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా పీఎం కేర్స్ ఫండ్స్ కు రూ.50 లక్షలు, తమిళనాడు సీఎం రిలీఫ్ ఫండ్స్ కు రూ.50 లక్షలు, డ్యాన్సర్స్ యూనియన్ కు రూ.50 లక్షలు, దివ్యాంగుల కోసం రూ.25 లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తాజాగా చెన్నై చెంగల్‌పేట తిరువల్లూర్ కాంచిపురం డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్‌కి రూ.15 లక్షల విరాళాన్ని అందించనున్నట్టు పేర్కొన్నాడు. సినిమా షూటింగ్స్, థియేటర్స్ బంద్ కావడంతో డిస్ట్రిబ్యూటర్స్ పరిస్థితి కూడా అగమ్యగోచరంగా మారింది.ఈ పరిస్థితులలో వారిని ఆదుకునేందుకు లారెన్స్ ముందుకు రావడం హర్షణీయం. అతడి నిర్ణయాన్ని పలువురు అభినందించారు.

టిటిడి సేవల బుకింగ్స్ వాపస్
-నిర్ణయం తీసుకున్న అధికారులు

తిరుమల,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న లాక్‌డౌన్ నిర్ణయం కారణంగా శ్రీవారి ఆలయంలో మే 3వ తేదీ వరకు భక్తులకు దర్శనం నిలుపుదల చేసిన విషయం తెలిసిందే. అదేవిధంగా, ఆలయంలో అన్నిరకాల ఆర్జిత సేవలను టిటిడి రద్దు చేసింది. ఈ నేపథ్యంలో మార్చి 13 నుండి మే 31వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారాగానీ, పోస్టాఫీసుల ద్వారా గానీ శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకున్న భక్తులకు ఆ మొత్తాన్ని రీఫండ్ చేసేందుకు టిటిడి చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఆర్జిత సేవలను గానీ, దర్శన టికెట్లను గానీ బుక్ చేసుకున్న భక్తులు సంబంధిత టికెట్ వివరాలతోపాటు, బ్యాంకు ఖాతా నంబరు, ఐఎఫ్ఎస్‌సి కోడ్ వివరాలను మెయిల్ ఐడికి పంపాలని టిటిడి కోరుతోంది. ఐటి విభాగం ఆధ్వర్యంలో ఈ వివరాల ఖచ్చితత్వాన్ని పరిశీలించిన అనంతరం రీఫండ్ మొత్తాన్ని నేరుగా భక్తుల ఖాతాల్లోకి జమ చేస్తారు.

దక్షిణకొరియా ఎన్నికల ఫలితాల్లో రికార్డుల మోత!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: దక్షిణకొరియా జాతీయ అసెంబ్లీ (పార్లమెంట్) ఎన్నికల ఫలితాల్లో రికార్డుల మోత మోగింది. కరోనా భయంతో ప్రపంచ దేశాలన్నీ లాక్‌డౌన్‌లోకి వెళ్లిపోయాయి. దీంతో శ్రీలంక, యూకే, ఫ్రాన్స్, ఇథియోపియా సహా ప్రపంచవ్యాప్తంగా సుమారు 47 దేశాలు ఎన్నికలను వాయిదా వేసుకున్నాయి. కానీ, దక్షిణకొరియా మాత్రం లాక్‌డౌన్‌ను అమలు చేస్తూనే బుధవారం పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ నిర్వహించింది. లక్షల మంది ప్రజలు ముఖాలకు మాస్క్ లు ధరించి పోలింగ్‌స్టేషన్ల దగ్గర సోషల్ డిస్టెన్స్‌ను పాటిస్తూ ఓటింగ్‌లో పాల్గొన్నారు.

దీంతో కరోనా వైరస్ వ్యాప్తి తర్వాత ప్రపంచంలో పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించిన తొలి దేశంగా దక్షిణకొరియా సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఇక 1987లో దక్షిణకొరియా ప్రజాస్వామ్య దేశంగా మారినప్పటి నుంచి ఇప్పటివరకు జాతీయ అసెంబ్లీలో ఒక పార్టీ ఇంతటి భారీ మెజారిటీ సాధించడం ఇదే మొదటిసారి. పై వాటితోపాటు మరో రికార్డు కూడా ఈ ఎన్నికల్లో నమోదైంది. 1992 నుంచి దక్షిణకొరియాలో జరిగిన ఏ

పెంపుడు జంతువులతో కరోనా సోకదు
-పశుసంవర్ధక శాఖ డైరెక్టర్

హైదరాబాద్,ఏప్రిల్15(ఆర్ఎన్ఎ): ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న కరోనా వైరస్ వ్యాధి మనుషుల నుంచి జంతువులకు అలాగే జంతువుల నుంచి మనుషులకు సోకే అవకాశం ఎంత మాత్రం లేదని రాష్ట్ర పశువైద్య, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. హైదరాబాద్ మహానగర సంస్థ పరిధిలో దాదాపు 2లక్షల పెంపుడు కుక్కలు ఉన్నాయని ఆయన అన్నారు. కొందరు యజమానులు ఇటీవల కాలంలో కరోనా వ్యాధి జంతువుల నుంచి మనుషులకు సోకుతుందనే అపోహతో పెంపుడు కుక్కలను వీధుల్లో వదిలి పెడుతున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. కానీ అలా చేయకూడదని అన్నారు. కరోనా వైరస్ మనుషుల నుంచి జంతువులకు సోకుతుందన్నది కూడా పుకార్లు, వదంతులు నమ్మొద్దన్నారు. దీనికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని ఆయన తెలిపారు. అలాగే పెంపుడు జంతువుల యజమానులు పరిశుభ్రత విషయంలో జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

మానవత్వం చాటుకున్న పోలీసులు
గర్భిణిని ఆస్పత్రికి తరలించి కాపాడారు

నల్గొండ,ఏప్రిల్16o(ఆర్ఎన్ఎ): చిట్యాల పోలీసులు మానవత్వాన్ని చాటుకున్నారు. లాక్ డౌన్ నేపథ్యంలో రవాణా వ్యవస్థ లేకపోవడం.. 108 సిబ్బంది స్పందించకపోవడంతో పోలీసులు సామాజిక బాధ్యతను భుజాన వేసుకున్నారు. పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణిని పోలీసు వాహనంలో ఆస్పత్రికి తరలించారు. సకాలంలో పోలీసులు స్పందించడంతో గర్భిణి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఏ మాత్రం ఆలస్యం అయినా తల్లీబిడ్డల ప్రాణానికి ప్రమాదం ఉందని చెప్పారు. దీంతో స్థానికులు పోలీసులను అభినందించారు. ఆ రకంగా గర్భిణి స్త్రీకి పురుడుపోయించి ఆదుకున్న పోలీసుల మానవీయత ఇప్పుడు దేశమంతా స్పెషల్ మీడియాలో ప్రతిధ్వనిస్తోంది.

స్వల్ప నష్టాలతో ముగిసిన మార్కెట్లు

ముంబయి,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): అంతర్జాతీయంగా సానుకూల పవనాలు ఉండడంతో ఈ రోజు లాభాలతో ప్రారంభమైన స్టాక్‌మార్కెట్లు, బ్యాంకింగ్ రంగాలు ఒత్తిడికి గురవడం, ఇన్వెస్టర్‌లు ప్రాఫిట్ బుకింగ్‌కు మొగ్గు చూపడంతో నష్టాలతో ముగిశాయి. ఈ రోజు ట్రేడింగ్ ముగిసే సరికి సెన్సెక్స్ 310 పాయిట్లు కోల్పోయి 30,379 పాయింట్లకు చేరింది. కాగా నిఫ్టీ 69 పాయింట్లు కోల్పోయి 8,925 వద్ద స్థిరపడింది. కోటక్ మహీంద్రా, హీరోమోటో కార్ప్, బజాజ్÷నాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ, మారుతి సుజుకి షేర్లు లాస్‌లో ఉండగా...యూపీఎల్, హెచ్‌యూఎల్, బ్రిటానియా, శ్రీసిమెంట్స్, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు లాభపడ్డాయి.

రమేశ్ కుమార్ సంతకం ఫోర్జరీ
విచారణ జరపాలని డిజిపికి ఎంపి ఫిర్యాదు

అమరావతి,ఏప్రిల్15(ఆర్ఎన్ఎ): రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్ ఎన్. ర

మే3 నాటికి కరోనా కంట్రోల్ అయ్యేనా?

లాక్‌డౌన్ తరవాత పరిస్థితులపై అంచనాలు

న్యూఢిల్లీ,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): మన దేశంలో కరోనా వ్యాప్తి తీరును గమనిస్తే అది కొద్దో గొప్పో నియంత్రణ లోకి వస్తున్నదని ఆశాభావంతో పాలకులు వున్నారు. లాక్‌డౌన్ ముగిసే మే 3 నాటికి పరిస్తితిలో మార్పు వస్తుందన్న భావనలో ఉన్నారు. కమ్యూనిటీ వ్యాప్తి లేకపోవడంతో అధికారులు కూడా ఊపిరి పీల్చు కుంటున్నారు. అయితే వేరే దేశాల తరహాలో విస్తృత స్థాయి పరీక్షలు జరగడంలేదు గనుక దీన్ని పూర్తిగా విశ్వసించడానికి లేదు. అందుకే మతపరమైన కార్యక్రమాలనూ, ఉత్సవాలనూ, సాంస్కృతిక కార్యకలాపాలనూ, విద్యారంగాన్ని మరికొన్ని రోజులు నిలిపివుంచక తప్పదు. సాధారణ పరిస్థితుల్లో ఒక రోగి దాదాపు 400మందికి ఈ వ్యాధి అంటించగలడన్న అంచనాలున్నాయి. లాక్‌డౌన్ కఠినంగా అమలు కాకపోయినా పరిస్థితులు మరింత తీవ్రం అయినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు భావిస్తున్ఆనరు. కరోనా వైరస్ మహమ్మారిని ఎదుర్కొనడానికి గత నెల 25 నుంచి దేశవ్యాప్తంగా విధించిన 21 రోజుల లాక్‌డౌన్ ఈ నెల 14తో ముగిసే తరుణంలో దాన్ని పొడిగిస్తూ ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయం కారణంగా కట్టడికి అవకాశం ఏర్పడింది. ఆ మహమ్మారి తీవ్రత స్వల్పంగా మందగించిందన్న అభిప్రాయం కలుగుతున్నా, లాక్‌డౌన్‌ను కొనసాగించడమే అన్నివిధాలా ఉత్తమమని దాదాపు అన్ని రాష్ట్రాలు అభిప్రాయపడడంతో ప్రధాని మోఆ నిర్ణయం తీసుకున్నారు. కేరళ, పంజాబ్ మాత్రం దశలవారీ ఉపసంహరణ అవసరమని కోరుతున్నాయి. పంటల కోత, సాగు దిగుబడుల తరలింపు, వాటి మార్కెటింగ్ వగైరా కార్యకలాపాలు సజావుగా చూడటం కోసం కొన్ని మినహాయింపులివ్వాలంటున్నాయి. పెద్ద సంఖ్యలో జనం గుమిగూడే కార్యక్రమాలనూ, ఇతరత్రా కార్యకలాపాలనూ యథావిధిగా నిలిపివేయాలని చెబుతున్నాయి. ప్రస్తుత స్థితిని సామాజిక అత్యవసర పరిస్థితితో పోల్చిన తీరు వర్తమాన వాతావరణానికి అద్దం పడుతుంది. సాధారణ పౌరుల జీవనం సంక్షోభంలో పడకుండా చూడటం... అదే సమయంలో ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లకుండా చర్యలు తీసుకోవడం ప్రభుత్వాల ముందున్న పెను సవాళ్లు. ఈ రెండింటి మధ్యా సమతూకం వుండేలా చూడటానికి కొన్ని రంగాల కార్యకలాపాలను అనుమతించ వలసిందేనన్న అభిప్రాయం కూడా వుంది. సుదీర్ఘకాలం లాక్‌డౌన్ అమలైతే జనమంతా ఆర్థిక ఇక్కట్లలో పడతారని కేరళ చేసిన హెచ్చరిక గమనించదగ్గది. అందుకే 20 తరవాత కొన్ని సడలింపులను కేంద్రం ప్రకటించింది. ఇకముందు దేశం కొత్త తరహా పని సంస్కృతికి, కొత్త నమూనాలకు అలవాటుపడటం తప్పనిసరి. ప్రస్తుత లాక్‌డౌన్ కాలంలో సామాన్యులు అనేక విధాల ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే అయినా... దీనివల్లే వ్యాప్తిని అరికట్టగలిగాం. ఇప్పుడున్న లాక్‌డౌన్ గడువు పూర్తయ్యేనాటికి కొత్తగా వైరస్ సోకిన కేసులు ఎన్ని వున్నాయో నిపుణులకు స్థూలంగా తెలిసే అవకాశం వుంది. దాన్నిబట్టి హాట్‌స్పాట్‌లుగా గుర్తించిన ప్రాంతాలు మినహా మిగిలినచోట్ల కొన్ని సడలింపులివ్వడం ఎంతవరకూ మంచిదో ప్రభుత్వాలు పరిశీలించవచ్చు. నగరాలు, పట్టణాల్లో చిన్నా చితకా పనులు చేసుకునే వారూ, చిన్న,

మధ్యతరహా పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు లాక్‌డౌన్ కారణంగా ఉపాధికి గండిపడటంతో పల్లెబాట పట్టారు. ఇకపోతే ఈ కరోనా వైరస్ పౌరులందరికీ ఏకకాలంలో అనేక అంశాలు నేర్పింది. వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుద్ధ్యం, పర్యావరణం తదితరాలను ఇన్నాళ్లు పెద్దగా పట్టించుకోని వారంతా వాటి ప్రాధాన్య తేమిటో గ్రహిస్తున్నారు. వాహనాల రాకపోకలకు బ్రేక్ పడటం, కాలుష్య కారక పరిశ్రమలు మూత బడటం వంటి కారణాలతో వాతావరణ కాలుష్యం, నదుల కాలుష్యం తగ్గింది. జనమంతా స్వచ్ఛమైన గాలి పీల్చుకోవడం సాధ్యపడింది. మనుషుల సంచారం పెద్దగా లేకపోవడంతో పక్షుల కిలకిలారావాలు వినబడుతున్నాయి. భయంభయంగా సంచరించే జంతువులకు ఇప్పుడు కాస్తంత స్వేచ్ఛ లభించింది. అలాగే మన ప్రజారోగ్య వ్యవస్థలను ప్రక్షాళన చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేసింది. విపత్తులు తలెత్తినప్పుడు తట్టుకోవడానికి అనువుగా వాటిని తీర్చిదిద్దడమెలా అన్న అంశాన్ని ప్రభుత్వాలు ఆలోచించేలా చేసింది. త

కర్నూలులో మాస్కులు ధరించడం తప్పనిసరి

డాక్టర్ మరణంపై తొలగని అనుమానాలు
బయటకు చెప్పలేకపోతున్న అధికారులు
కరోనా మరణం అని తెలిసి జనం బెంబేలు

కర్నూలు,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): కర్నూలు జిల్లాలో ఇంటినుంచి బయటకు వచ్చేవారు ప్రతి ఒక్కరూ మాస్కు ధరించడం తప్పనిసరి చేస్తూ జిల్లా కలెక్టర్ వీరపాండియన్ ఆదేశాలు జారీ చేశారు. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మి వేయడాన్ని నిషేధించారు. అలాగే ఒక మీటర్ భౌతిక, సామాజిక దూరం పాటించాలని తెలిపారు. నిత్యావసర వస్తువుల కోసం కుటుంబం నుండి ఒక్కరికి ఉదయం 6 నుండి 9 గంటల వరకు మాత్రమే అనుమతి ఇస్తూ కలెక్టర్ వీరపాండియన్ ఆదేశాలు జారీ చేశారు. కర్నూలులో కరోనా తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు కరోనా మరణాలు కర్నూలు జిల్లాలో కలవరం పుట్టిస్తున్నాయి. పాణ్యం కేసు తర్వాత మరో పాజిటివ్ మరణం ఇప్పుడు జిల్లా యంత్రాంగాన్ని కలవర పెడుతోంది. మృతి చెందిన వ్యక్తి ఓ అల్లోపతి వైద్యుడు కావడమే ఇందుకు కారణం. ఈ నెల 14న కోవిడ్-19 వైరస్ సోకి అల్లోపతి వైద్యుడు మృతిచెందారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ నిర్ధారించింది. ఆయన మృతదేహాన్ని మంగళవారం రాత్రి రహస్యంగా ఖననం చేశారన్న వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఖననం చేసేందుకు మృతదేహాన్ని తీసుకువెళుతున్న ఫొటోలు, వీడియోలను కొందరు సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేశారు. ఆ వైద్యుడు కరోనాతోనే మృతిచెందినట్లు కలెక్టర్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోయినా, కాంటాక్ట్ అయిన కొందరు స్వచ్ఛందంగా కరోనా పరీక్షలు చేయించుకునేందుకు వస్తున్నారు. ఆయన అనారోగ్యం బారిన పడక మునుపు వందలాది మందికి వైద్య సేవలు అందించారు. పలువురు సిబ్బందితో కలిసి పని చేశారు. ఆయనతో కాంటాక్ట్ అయిన వారి జాబితా కోసం ప్రయత్నించిన అధికారుల చేతికి ఇప్పటికే 1,150 మంది పేర్లు వచ్చాయని తెలిసింది. థర్డ్ కాంటాక్ట్ లిస్ట్ కింద వేలాది మంది ఉన్నారన్న వార్త అధికారుల్లో గుబులు పుట్టిస్తోంది. ఇప్పటికే 115 పాజిటివ్ కేసులతో కర్నూలు జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో ఉంది. రెండో పాజిటివ్ మరణం వివరాలను జిల్లా అధికారులు బహిర్గతం చేయడం లేదు. మృతి చెందిన ఆ వైద్యుడితో పరిచయమున్న, అతని సేవలు పొందిన వారిలో కలవరం మొదలైంది. జిల్లా అధికారులు బయటకు చెప్పకపోయినా, అది కరోనా పాజిటివ్ మరణమే' అని జిల్లా వ్యాప్తంగా ప్రచారం జరిగింది. దీంతో కాంటాక్ట్ అయినవారు కరోనా పరీక్షలకు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారు. ఆ వ్యక్తి వద్ద పనిచేసిన వర్కర్లను బుధవారం పేట నుంచి పరీక్షల నిమిత్తం అధికారులు తీసుకెళ్లినట్లు తెలిసింది. దీంతో స్థానికులు కూడా ఆందోళన చెందుతున్నారు. వర్కర్లు, పరిచయస్తుల నుంచి ఇతరులకు వైరస్ వ్యాపిస్తే కేసులు వేలల్లో ఉంటాయన్న భయం వెంటాడుతోంది. ఈ వ్యవహారం జిల్లా అధికార యంత్రాంగానికి నిద్రలేకుండా చేస్తోంది. పరిస్థితి చేయి దాటక ముందే అనుమానితులకు పరీక్షలు నిర్వహించాలని, పాజిటివ్‌లను ఐసోలేషన్‌కు తరలించాలని, కాంటాక్ట్ అయినవారి వివరాలను సేకరించాలని కలెక్టర్ నుంచి ఆదేశాలు వెళ్లినట్లుగా తెలుస్తోంది. చనిపోయిన వైద్యుడికి కరోనా పాజిటివ్ అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రకటించడంతో జిల్లా అధికారుల దోబూచులాట మరోమారు విమర్శలకు తావిచ్చింది. మృతుడి అల్లుడు ఓ జిల్లాకు ఉన్నతాధికారిగా ఉన్నారు. కరోనా నియంత్రణ విధుల్లో ఉన్న ఆయన.. అంత్యక్రియలకు హాజరు కాలేక పోయారు. ఈ నేపథ్యంలో కలెక్టరేట్ తరపున పాజిటివ్ మరణం వివరాలను బహిర్గతం చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. తత

సిఎం జగన్ సమీక్ష బ్యాక్‌డ్రాప్‌లో మార్పు

బౌద్ధధర్మ చక్రం స్థానంలో ప్రభుత్వ లోగో
కారణాలపై ఎవరికి వారు ఊహాగానాలు

అమరావతి,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ సీఎం క్యాంప్ ఆఫీసులో ఓ కీలక మార్పు చోటు చేసుకుంది. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్ రోజువారీ నిర్వహించే సమీక్ష సమావేశాల్లో పద్మం ఆకారంలో కనిపించే చక్రం మాయమైంది. దాని స్థానంలో తెల్లని రంగుపై రాష్ట్ర ప్రభుత్వ చిహ్నం ప్రత్యక్ష మైంది. అధికార ముద్ర హఠాత్తుగా తెరపైకి రావడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

అధికారులతో సమీక్షలు నిర్వహించే మీటింగ్ హాల్‌లో సీఎం కూర్చునే స్థానం వెనుక భాగంలో ఉండే బౌద్ధ ధర్మచక్ర స్థానంలో.. రాష్ట్ర అధికారిక చిహ్నాన్ని ఏర్పాటు చేసింది ఏపీ సీఎంవో. చక్రం వెనుక భాగంలో ఉండటం వల్ల అనవసర సమస్యలు ఉంటాయనే కారణంతోనే.. తీసేశారని ప్రస్తుతం ప్రచారం జరుగుతోంది. కాగా ఏపీ సీఎంవో మంగళవారం షేర్ చేసిన ఫొటోల్లో జగన్ బ్యాక్ గ్రౌండ్‌లో చక్రం ఉండగా.. బుధవారం నాటి సమీక్షలో షేర్ చేసిన ఫొటోల్లో మాత్రం అది కనిపించలేదు. కాగా.. ఏపీ రాజధాని అమరావతికి చిహ్నంగా మాజీ సీఎం చంద్రబాబు ఆ బౌద్ధ ధర్మచక్రాన్ని ఎంతో ఇష్టపడి ఏర్పాటు చేయించారు. ఇన్నాళ్లపాటు అది అలాగే ఉన్నా.. సడన్‌గా ఎందుకు మార్చేశారా? అని టీడీపీ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా.. వైసీపీ శ్రేణులు మాత్రం.. జగన్ మంచి పని చేశారని కితాబిస్తున్నారు.

ఇప్పటివరకూ ఆకర్షణీయంగా కనిపించిన బ్యాక్‌డ్రాప్ ఒక్కసారిగా మారడంపై సామాజిక మాధ్యమాల్లో పలు కారణాలు షికారు చేశాయి. జ్యోతిషులు చెప్పారని కొందరు ప్రచారం చేయగా, ఈ బ్యాక్‌డ్రాప్ సీఎంను డామినేట్ చేస్తోందని, అందువల్లే దాన్ని తీసేశారని మరికొందరు వ్యాఖ్యానించారు. దీనిపై ప్రభుత్వ వర్గాల నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. నిజానికి కొత్త బ్యాక్‌డ్రాప్ బాగుందని చాలామంది వ్యాఖ్యానిస్తున్నారు.

పేదల పెద్ద కొడుకు.. మా కేసీఆర్ సార్‌కు దండాలయ్యా...

హైదరాబాద్, ఏప్రిల్ 16:కేసీఆర్ ను ప్రతి ఒక్కరూ ఇష్టపడుతారు.. ఆయన పేరు వింటేనే బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం వస్తుంది. విపత్కర పరిస్థితుల్లో ఆపద్భాందవుడిలా అన్ని వర్గాలను ఆదుకుంటారయన.. కేసీఆర్ శక్తి మేరకు అట్టడుగు వర్గాలకు సాయం చేస్తుంటారు. కరోనా వైరస్ ప్రబలడం.. లాక్‌డౌన్ విధించడంతో.. నిరుపేదల పాలిట కేసీఆర్ దేవుడయ్యారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఒక్కొక్కరికి 12 కిలోల చొప్పున రేషన్ బియ్యం పంపిణీ చేసింది తెలంగాణ ప్రభుత్వం. ప్రతి రేషన్ కార్డుదారుడికి రూ. 1500 చొప్పున కేసీఆర్ సర్కార్ జమ చేసింది.

కేసీఆర్ ప్రభుత్వం జమ చేసిన రూ. 1500లను విత్ డ్రా చేసుకున్న ప్రతి ఒక్కరి ముఖాల్లో ఆనందం ఉప్పొంగుతోంది. కష్ట కాలంలో కేసీఆర్ సర్ ఆదుకున్నాడని ఆనంద భాష్పాలు రాల్చారు. పేదల పెద్ద కొడుకు మా కేసీఆర్ సార్.. ఆయనకు దండాలయ్యా.. మా సారు చల్లగా ఉండాలి అయ్యా.. అంటూ పాలమూరు మున్సిపల్ సిపాయి నరసమ్మ దీవించారు. తెలంగాణకు దేవుడు ఎవరంటే.. కేసీఆరే అని ఆ మహిళ చెబుతుంది. పాలమూరు జిల్లా కేంద్రానికి చెందిన శారద అనే గృహిణి కూడా కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపింది.

ఫలితాలు ఇస్తున్న ప్లాస్మా థెరపీ

-ప్రపంచవ్యాప్తంగా వాక్సిన్ పరిశోధనలు తీవ్రం

హైదరాబాద్,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): ప్రపంచవ్యాప్తంగా అల్లాడిస్తోన్న కరోనా కట్టడికి వ్యాక్సిన్ తయారీ ఇంకా పరిశోధన దశలోనే ఉంది. వైరస్‌ను తాత్కాలిక ఉపశమనం కోసం హైడ్రాక్సీక్లోరోక్విన్, అజిత్రోమైసిన్ వాడుతున్నారు. ప్రస్తుతం ప్లాస్మా థెరపీ, ఈడీటీఈ హెచ్5పై ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా పరిశోధనలు కొనసాగుతున్నాయి. అసలు ప్లాస్మా థెరపీ ఎలా చేస్తారు అనే అంశంపై డాక్టర్ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా లాక్ డౌన్ నడుస్తోంది. ప్రస్తుతం 1700లకు పైగా రీసెర్చ్‌లు జరుగుతున్నాయి. కొత్తగా ప్లాస్మా థెరపీ, ఈడీటీఈఇనాలేషన్ ట్రీట్ మెంట్లు వచ్చాయి. వజ్రాన్ని వజ్రంతో ఎలాగైతే కోస్తామో.. అలాగే కరోనా నుంచి రికవరీ అయిన వ్యక్తి నుంచి రక్తాన్ని తీసుకుని అందులోని ప్లాస్మాను సేకరించి పాజిటివ్ ఉన్న వ్యక్తికి ఎక్కించడాన్ని ప్లాస్మా థెరపీ అంటారు. చైనాలో ఇలా చేయడం వల్ల చాలామంది రికమరీ అయ్యాయి. దీని సక్సెస్ రేటు బాగుంది కాబట్టి ఇండియన్ డ్రగ్స్ కంట్రోలర్ నుంచి అనుమతి తీసుకుని కేరళలో ఇలాంటి ట్రీట్ మెంట్ చేస్తున్నారని అన్నారు.

ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్రంలో కరోనా నియంత్రణకు ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని నిమ్స్ వైద్య నిపుణులు డాక్టర్ పరంజ్యోతి సూచించారు. బుధవారం సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో కరోనా వైరస్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ పరంజ్యోతితోపాటు అపోలో హాస్పిటల్ కన్‌స్టలెంట్ డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడారు. ఈసందర్భంగా డాక్టర్ పరంజ్యోతి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కరోనా వైరస్‌కబళిస్తోందని అన్నారు. దేశంలో లాక్‌డౌన్‌ను అందరూ పాటించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన మార్గదర్శకాలు శాస్త్రీయమైనవని, వాటిని పాటించడం శ్రేయస్కరమని చెప్పారు. మాస్కులు ఏవైనా ఫరవాలేదు. తప్పక పాటించడం అవసరమన్నారు. కనీసం దస్తీలైనా ఉపయోగించాలన్నారు. కరోనా వైరస్ వ్యాప్తికి హద్దులు ఉండవని నియంత్రణళి ఏకైక మార్గమని తెలిపారు. ప్రజలు బయట తిరుగుతుంటే వైరస్ సోకే వారి సంఖ్య పెరుగుతున్నదన్నారు. కరోనా వైరస్ నిర్మూలనకు ప్రపంచ వ్యాప్తంగా పరిశోధనలు జరుగుతున్నాయని చెప్పారు. అప్పటి వరకూ తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అందరూ సహకరిస్తేనే వైరస్‌పై విజయం సాధిస్తామన్నారు. అపోలో సీనియర్ కన్‌స్టలెంట్ డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ కరోనా వైరస్ 209 దేశాల్లో కొన్నివారాల్లోనే వ్యాప్తి చెందిందన్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ లెక్క ప్రకారం ప్రస్తుతం మరణాల సంఖ్య 3 నుంచి 3.5శాతం ఉందన్నారు. ముఖ్యంగా ఇతర వ్యాధులతో బాధపడే వారు పెద్ద వయస్సువారు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లాక్‌డౌన్ సత్ఫలితాలు ఇస్తుందన్నారు. ప్రజలు పక్కాగా పాటించాలన్నారు. సమిష్టిగా కృషి చేస్తే కరోనా వ్యాప్తిని అరికట్టడవచ్చన్నారు. ముఖ్యంగా భౌతిక దూరం పాటించడం, చేతులను తరచూ శుభ్రం చేసుకోవడం తప్పని సరి అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ నాగయ్య కాంబ్లే, జాయింట్ డైరెక్టర్ జగన్, ఇన్‌చార్జి సీఈఈ విజయభాస్కర్‌రెడ్డి , అసిస్టెంట్ డైరెక్టర్ యామిని తదితరులు పాల్గొన్నారు.

కరోనా హాట్‌స్పాట్ జాబితాల విడుదల

దేశంలోన మొత్తం 700 జిల్లాలను హాట్‌స్పాట్ జిల్లాలు
ఎపసిలో 11 హాట్‌స్పాట్ జిల్లాలు గుర్తింపు

న్యూఢిల్లీ,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): కోవిడ్-19 వ్యాధి కేసులు పెరుగుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా కరోనా హాట్‌స్పాట్‌ల జాబితాను కేంద్రం విడుదల చేసింది. దేశంలోని జిల్లాలను మూడు భాగాలుగా కేంద్రం విభజించింది. దేశంలోని మొత్తం 700 జిల్లాలను హాట్‌స్పాట్ జిల్లాలు, హాట్‌స్పాట్‌యేతర జిల్లాలు, గ్రీన్ జోన్ జిల్లాలుగా విభజించింది. కరోనా కట్టడికి లాక్‌డౌన్‌ను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్రాలకు సూచించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాల సీఎస్‌లను కేంద్రం కోరింది. కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాష్ట్రాలకు ప్రత్యేక లేఖలు రాశారు. 28 రోజులపాటు ఒక్క కేసు నమోదు కానిపక్షంలో హాట్‌స్పాట్‌ను గ్రీన్‌జోన్‌లోకి మార్చాలంది. హాట్‌స్పాట్ జిల్లాలు, కంటైన్మెంట్ జోన్ల వివరాలను రాష్ట్రాలకు పంపించింది. తెలంగాణలో హాట్‌స్పాట్ జిల్లాల వివరాలను సైతం కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి పంపించింది. హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, రంగారెడ్డి అర్బన్, గద్వాల, మేడ్చల్, కరీంనగర్, నిర్మల్ హాట్‌స్పాట్ జిల్లాలుగా కేంద్రం ప్రకటించింది. అదే ఆంధ్రప్రదేశ్‌లో విజయనగరం, శ్రీకాకుళం మినహా 11 జిల్లాలు హాట్‌స్పాట్ ప్రాంతాలుగా కేంద్రం గుర్తించింది. దేశవ్యాప్తంగా 170 జిల్లాలను కరోనా హాట్‌స్పాట్‌లుగా, 207 జిల్లాలను నాన్ హాట్‌స్పాట్‌లుగా, మిగిలినవాటిని గ్రీన్ జోన్లుగా గుర్తించినట్లు కేంద్ర వైద్యారోగ్య శాఖ వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోన్రి హాట్ స్పాట్ లిస్ట్‌ను విడుదల చేసింది. ఇక హాట్‌స్పాట్ జిల్లాలను రెండింటిగా విభజించింది. అందులో విస్తృతి ఎక్కువగా ఉన్నవి, క్లస్టర్లలో విస్తృతి ఉన్నవిగా విభజించారు. వారి వివరాల ప్రకారం.. ఏపీలో హాట్ స్పాట్ జిల్లాలు: కర్నూలు, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం, కృష్ణ, కడప, పశ్చిమ గోదావరి, చిత్తూరు, విశాఖపట్నం, తూర్పు గోదావరి, అనంతపూర్‌తతెలంగాణలో హాట్ స్పాట్ జిల్లాలు: హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్ అర్బన్, రంగారెడ్డి, జోగులాంబ గద్వాల్, మేడ్చల్-మల్కాజిగిరి, కరీంనగర్, నిర్మల్‌గా ప్రకటించారు. తెలంగాణలో ఆరెంజ్ జోన్ (నాన్-హాట్‌స్పాట్) జిల్లాలు : సూర్యాపేట, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, కామారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కుమరంభీమ్ ఆసిఫాబాద్, ములుగు, పెద్దపల్లి, నాగర్ కర్నూలు, మహబూబాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేటలను పేర్కొన్నారు. 4 రోజుల్లో కొత్త కేసులు లేకపోతే హాట్‌స్పాట్ నుంచి నాన్- హాట్‌స్పాట్.. నాన్- హాట్‌స్పాట్ నుంచి గ్రీన్ జోన్‌కు మార్పు చేయనున్నట్లు కేంద్రం ప్రకటించింది.

ఢిల్లీలో తబ్లీగీ జమాత్ సభ్యుల దురుసుతనం

-మహిళా వైద్యురాలి పట్ల అసభ్య ప్రవర్తన

న్యూఢిల్లీ,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): ఓ మహిళా వైద్యురాలితో తబ్లీగీ జమాత్ సభ్యులు అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటన దేశ రాజధానిలో ఉన్న లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆస్పత్రిలో చోటు చేసుకుంది. కోరానా రోగులకు చికిత్స అందిస్తున్న ఈ ఆస్పత్రిలో చాలా మంది తబ్లీగీ జమాత్ సభ్యులు కూడా చికిత్స పొందుతున్నారు. అయితే వైద్యుల సంఘం అధ్యక్షుడు పార్వ్ మిట్టల్.. ఆస్పత్రిలో పని చేస్తున్న డాక్టర్లకు రక్షణ లోపించిందటూ.. ఆస్పత్రి డైరెక్టర్ జేసీ రాస్సేకి లేఖ రాశారు. బ్లాక్-5ఏలో విధులు నిర్వహిస్తున్న మహిళ డాక్టర్‌ని సమయంలో ఓ రోగి అసభ్య పదజాలంతో దూషించారని.. ఆమె దాన్ని ప్రతిఘటించడం తో.. వెంటనే తన తోటి రోగులతో కలిసి ఆమెపై, అక్కడ విధులు నిర్వహిస్తున్న ఇతరులపై దాడి చేసేందుకు ప్రయత్నించారని ఆయన లేఖలో పేర్కొన్నారు. దీని నుంచి తప్పించుకొనుందుకు వాళ్లు వెంటనే స్టాఫ్ రూంలోని పరిగెత్తారని పేర్కొన్నారు. అయితే వైద్యుల భద్రత గురించి అక్కడి అధికారులకు ఏమాత్రం పట్టింపు లేదని వైద్యుల సంఘం ఆరోపించింది. ఐదో ఫ్లోర్‌లో అలారం మోగుతున్నా.. అక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులు, పోలీసులు ఏమాత్రం పట్టించుకోలేదని పేర్కొంది. అంతేకాక, మార్షల్స్ మరియు గార్డులు ఎటువంటి రక్షణ లేకుండా వార్డుల్లోకి ప్రవేశించేవారని.. వైద్యులు వారికి పీపీఈలు ఇచ్చిన తర్వాతే వాటిని ధరించారని తెలిపింది. అయితే ఈ ఘటనపై ఢిల్లీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యేందర్ జైన్ స్పందించారు. ఈ కేసును దాడిగా పరిగణించడం లేదని చెప్పిన ఆయన.. దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. వైద్యం పూర్తయిన తర్వాత ఆ రోగులను వెంటనే పోలీసులకు అప్పగించాలని తెలిపారు. అంతేకాక.. ఆస్పత్రి వద్ద భద్రతను పెంచుతున్నామని స్పష్టం చేశారు.

గిరిజనులకు ప్రభుత్వ సాయం ఆగరాదు

-ఐటిడిఎ సమీక్షలో మంత్రి సత్యవతి

భద్రాచలం,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): భద్రాచలంలో ఎక్కువగా గిరిజనులు ఉన్నారని వీరికి ప్రభుత్వం నుంచి వచ్చే సాయం ఎట్టి పరిస్థితుల్లో ఆగకూడదని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు. లాక్‌డౌన్ నేపథ్యంలో నిరుపేదలు, వలస కూలీలు ఇబ్బందులు పడొద్దని వారికి నిత్యావసర వస్తువులను అందజేస్తున్నామన్నారు. భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో కరోనా వైరస్ నియంత్రణ, వలస కూలీలకు వసతులు వంటి అంశాలపై ప్రాజెక్టు అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... భద్రాచలంలో స్థానిక వాతావరణం, ప్రభుత్వం విధించిన లాక్‌డౌన్ వల్ల ఎక్కువగా కరోనా వ్యాప్తి చెందకుండా కాపాడుతోందన్నారు. ఇప్పటివరకు నాలుగు పాజిటివ్ కేసులు నమోదైతే వీరిలో ముగ్గురు ఇప్పటికే డిశ్చార్జ్ అయ్యారన్నారు. మరొకరు కూడా పూర్తిగా కోలుకున్నారన్నారు. కరోనా వ్యాప్తి చెందకుండా జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టిందని కొనియాడారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ గౌతమ్, ఇతర అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎపిలో కొత్తగా మరో 9 కరోనా కేసులు

534కు చేరుకున్న పాజిటివ్ కేసుల సంఖ్య
కడప జిల్లాలో కోలుకున్న 13మంది డిశ్చార్జ్

విజయవాడ,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా మరో 9 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో ఏపీ లో మొత్తం కరోనా కేసులు సంఖ్య 534 కు చేరింది. ఈ మేరకు రాష్ట్ర నోడల్ అధికారి హెల్త్ బులిటెన్ విడుదల చేశారు. బుధవారం సాయంత్రం 7 గంటల నుంచి గురువారం ఉదయం 9 గంటల వరకు జరిగిన కరోనా నిర్ధారణ పరీక్షల్లో.. కృష్ణా జిల్లాలో 3, కర్నూలు జిల్లాలో 3, పశ్చిమ గోదావరి జిల్లాలో 3 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. రాష్ట్రంలో ఇప్పటివరకు కరోనా నుంచి కోలుకున్న 20 మంది డిశ్చార్జ్ కాగా, 14 మంది మఅతి చెందారు. ప్రస్తుతం రాష్ట్రంలో 500 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నాయి. అత్యధికంగా గుంటూరులో 122, కర్నూలులో 113 కరోనా పాటిటివ్ కేసులు నమోదయ్యాయి. ఇప్పటివరకు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో ఒక్క కరోనా కేసు కూడా నమోదు కాలేదు. ఇకపోతే కడప జిల్లాలో 13 మంది కరోనా బాధితులు పూర్తిగా కోలుకున్నారు. పలుమార్లు నిర్వహించిన కరోనా పరీక్షల్లో నెగిటివ్ రిపోర్ట్ రావడంతో వారిని డిశ్చార్జ్ చేయాలని వైద్యులు నిర్ణయించారు. దీంతో 17 రోజులుగా కోవిడ్ ఆస్పత్రిలో చికిత్సపొందిన వీరు గురువారం డిశ్చార్జ్ అయ్యారు. కోవిడ్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన 13 మందికి

డిప్యూటీ సీఎం అంజాద్ బాషా పౌష్టికాహార సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంజాద్ బాషాతోపాటు జిల్లా కలెక్టర్ హరి కిరణ్, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ మేయర్ సురేష్ బాబు పాల్గొన్నారు. చికిత్స అనంతరం 13 మంది కరోనా బాధితులు కరోనా నెగిటివ్ రిపోర్ట్ రావడంపై అధికార యంత్రాంగం ఆనందం వ్యక్తం చేసింది. ఇప్పటివరకు జిల్లాలో 36 కరోనా కేసులు నమోదుకాగా.. నేడు 13 మంది డిశ్చార్జ్ కావడంతో యాక్టివ్ కేసుల సంఖ్య 23కు తగ్గింది.

చంద్రాబాబు మనవడు ఏ మీడియంలో చదువుతున్నాడు?

పే

నిజామాబాద్‌లో పోలీసులతో వాగ్వాదానికి దిగిన ఎంఐఎం నేత, డిప్యూటీ మేయర్ ఇద్రీస్

నిజామాబాద్ డిప్యూటి మేయర్ ఓవరాక్షన్

విధులు నిర్వహిస్తున్న పోలీసులపై దురుసు ప్రవర్తన
ఎంఐఎం నేత తీరుపై స్థానిక ప్రజల ఆగ్రహం

నిజామాబాద్,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): కరోనా అనుమానితులను క్వారంటైన్‌కు పంపిస్తున్న సమయంలో జిల్లా డిప్యూటీ మేయర్, ఎంఐఎం నేత ఇద్రీస్ ఖాన్ ఓవరాక్షన్ చేశారు. నగరంలోని ఆటోనగర్‌లో కరోనా అనుమానుతులను క్వారంటైన్‌ను తరలించేందుకు వైద్యసిబ్బంది, పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఈ క్రమంలో వారి విధులకు ఆటంకం కలిగిస్తూ డిప్యూటీ మేయర్ అడ్డుకున్నారు

. దీంతో ఆయనతో పాటు ఓ కార్పొరేటర్ భర్తపై ఆరోటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. రెడ్‌జోన్ ప్రాంతంగా ఉన్న ఆటోనగర్‌లో ఓ కుటుంబ సభ్యులను క్వారంటైన్‌కు తరలి స్తుండగా అడ్డుకున్నారని డిప్యూటీ మేయర్‌పై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

అక్కడకు వచ్చిన ఇద్రీస్ పోలీసులను తిడుతూ వారిపై దుర్భా షలాడారు. అలాగే వారిని విధులు నిర్వహించకుండా ఇష్టం వచ్చినట్లుగా దుర్భాష లాడారు. దీనిపై పోలీసులు కూడా డిప్యూటీ మేయర్ తీరును తప్పు పట్టారు. తమను అడ్డుకోవద్దని, విధులకు ఆటంకం కలిగిం చవద్దన్నారు. రాష్ట్రంలో రెడ్ జోన్లు ఒకవైపు ఆందోళన కలిగిస్తుంటే.. మరోవైపు అవగా హన లేని రాజకీయ నాయకులు పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తూ.. వైరస్ వ్యాప్తికి పరోక్షంగా కారణమవుతున్న తీరుపై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎంఐఎం పార్టీకి చెందిన ముని సిపల్ డిప్యూటీ మేయర్ అడ్డుకున్న తీరును తప్పు పట్టారు. నిజామాబాద్ నగర ంలోని ఆటోనగర్‌లో కరోనా అనుమానితు లను క్వారంటైన్‌కు తరలిస్తుండగా అడ్డుకున్నాడు డిప్యూటీ మేయర్ ఇద్రిస్ ఖాన్. వైద్య సిబ్బంది, పోలీసుల విధులకు ఆటంకం కల్పించిన ఎం.ఐ.ఎం. నేత, డిప్యూటీ మేయ ర్ ఇద్రీస్ ఖాన్‌తో పాటు ఓ కార్పొరేటర్ భర్త సహా 10 మందిపై ఆరో టౌన్ పోలీ సులు కేసు నమోదు చేశారు. రెడ్ జోన్ ప్రాం తంగా ఉన్న ఆటో నగర్‌లో ఓ కుటుం బ సభ్యులను క్వారన్ టైన్ తరలి స్తుండగా డిప్యూటీ మేయర్ అడ్డుకున్నారు. అధికారుల విధులకు ఆటంకం కల్పించారన్న అభియోగంతోపాటు.. వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసారు పోలీసులు. ప్రభుత్వ ఆదేశాలను వివరిస్తున్నా కూడా పరుష పదజాలంతో పోలీసులను దుర్భాషలాడాడు ఎంఐఎం పార్టీకి చెందిన డిప్యూటీ మేయర్. రోడ్డుపై హంగామా సృష్టించిన ఎంఐఎం నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే.. ప్రభుత్వం ఒకవైపు ఆదేశాలిస్తూ.. ఇలాతత వ్యవహరిస్తున్న వారిపై కఠినంగా చర్యలకు ఆదేశించకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఎంఐఎం నేతలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించదు అన్న ధీమాతోనే ఆ పార్టీ నేతలు తరచూ పోలీసులకు అడ్డంకులు సృష్టిస్తున్నారన్న ఆరోపణలు కింది స్థాయిలో వినిపిస్తున్నాయి.

నిజామాబాద్‌లో కాంటాక్ట్ కేసు నమోదు

ఉలిక్కిపడుతున్న అధికారులు
కలెక్టర్ ఆదేశాలతో కూపీ లాగుతున్న అధికారులు

నిజామాబాద్,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): జిల్లాలో కొత్త తరహాలో కరోనా కేసులు వెలుగు చూస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే వెలుగు చూసిన రెండు పాజిటివ్ కేసులు అధికారులకు కొత్త తలనొప్పి తెచ్చిపెట్టాయి. ఒకటేమో సెకండరీ కాంటాక్ట్ కేసు కాగా, మరొకటి దుబాయి నుంచి వ్యక్తికి వైరస్ సోకడంతో వైద్యారోగ్య శాఖ అధికారులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేవాలతో అధికారులు కూపీ లాగుతున్నారు. నగరంలోని ఎల్లమ్మగుట్టకు చెందిన వ్యక్తికి పాజిటివ్ రాగా అతడ్ని గాంధీ ఆస్పత్రికి తరలించిన వైద్యాధికారులు.. వైరస్ ఎలా సోకిందనే అంశంపై విచారణ చేపట్టారు. బాధితుడి కుటుంబంలో ఎవరికి పాజిటివ్ రాలేదు.

మరి ఎలా వచ్చిందనే అంశంపై లోతుగా విచారించగా, బాధితుడు ఇటీవల పాజిటివ్ వచ్చిన ఓ వ్యక్తి ని కలిసినట్లు అధికారులు గుర్తించారు. ఎల్లమ్మగుట్టకు చెందిన ఓ వ్యక్తి మర్కజ్ వెళ్లి రాగా, అతడికి పాజిటివ్ అని తేలింది. ఆయన ద్వారా స్థానికంగా ఉంటున్న మరో వ్యక్తి కి వైరస్ సోకింది. అతడి ద్వారా తాజాగా మూడో వ్యక్తి కి పాజిటివ్ వచ్చింది. ఈ నేపథ్యంలో కరోనా రెండో దశ నుంచి మూడో దశ అంటే కమ్యూనిటీ కాంటాక్ట్‌కు చేరుకునే ప్రమాదముందని అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఇన్నాళ్లు మర్కజ్‌కు వెళ్లి వచ్చిన వారిలో, ప్రైమరీ కాంటాక్టు వ్యక్తుల్లోనే పాజిటివ్ కేసులు వెలుగు చూడగా, తాజాగా విదేశాల నుంచి వచ్చిన వ్యక్తికి కరోనా పాజిటివ్ రావడంతో అధికార యంత్రాంగం ఉలికిపాటుకు గురైంది. మానిక్‌భండార్‌కు చెందిన వ్యక్తి 28 రోజుల క్రితం దుబాయి నుంచి వచ్చాడు. అతను స్వయంగా మాక్లూర్‌లోని క్యారంటైన్ కేంద్రానికి వెళ్లాడు. అక్కడ 23 రోజులు ఉన్నా ఎలాంటి కరోనా లక్షణాలు కనిపించలేదు. అయితే, తాజాగా మంగళవారం అతడికి పాజిటివ్ రావడంతో వైద్యారోగ్య శాఖ ఉలికి పడింది. దుబాయి నుంచి వ్యక్తిలో వైరస్ ఆలస్యంగా వెలుగు చూడడంతో పునరాలోచనలో పడిన అధికారులు.. విదేశాల నుంచి వచ్చిన వారిపై మరోమారు దృష్టి పెట్టాలని నిర్ణయించింది. విదేశాల నుంచి వచ్చిన వారి వద్దకు వెళ్లి ఎవరికైనా కరోనా లక్షణాలు ఉన్నాయా అని ఆరా తీసే పనిలో పడింది. సెకండరీ కాంటాక్టు కేసులు పెరిగే ఆవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా కేంద్రంలోని మాలపల్లి, అహ్మదిపుర కాలనీ, ఆటోనగర్, ఎల్లమ్మగుట్ట ప్రాంతాల్లో ఈ తరహా కేసులు ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని ఆయా ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. జిల్లాలో ఇప్పటికే 55 పాజిటివ్ కేసులు నమోదు కాగా, మరో 63 శాంపిల్స్‌కు చెందిన రిపోర్టులు రావాల్సి ఉంది.

ఆటోవాలాలకు 100 రోజుల ఉపాధి కల్పిస్తాం!

సిద్దిపేట, ఏప్రిల్ 16: రెక్కాడితే కానీ డొక్కాడని ఆటోవాలా కుటుంబాలకు మంత్రి హరీష్‌రావు బాసటగా నిలిచారు. సిద్దిపేట సీసీ గార్డెన్స్‌లో గ్రామీణ ప్రాంతాల్లోని 312 మంది ఆటోవాలా కార్మిక కుటుంబాలకు నిత్యావసర వస్తువులను మంత్రి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. సిద్దిపేట నియోజకవర్గంలో దాదాపు 3 వేల పైచిలుకు మంది ఆటోవాలాలకు ప్రభుత్వం, తాను అండగా ఉంటానని మంత్రి భరోసా ఇచ్చారు. లాక్‌డౌన్ నేపథ్యంలో ఆటో కార్మికులకు ఉపాధి హామీ పథకం కింద 100 రోజులక పని కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అవసరమైన వాళ్లు ఉపాధి హామీ జాబ్‌కార్డులను ఆయా గ్రామాల సర్పంచ్‌ల వద్ద తీసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. జాబ్‌కార్డు తీసుకున్న వారందరికీ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పిస్తామని హరీష్ రావు చెప్పారు. కరోనా వైరస్ నియంత్రణ చర్యల్లో భాగంగా ప్రభుత్వం లాక్‌డౌన్ విధించిందని మంత్రి గుర్తు చేశారు. లాక్‌డౌన్‌కు ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని, సామాజిక దూరం ప్రతి ఒక్కరూ పాటించాలని మంత్రి హరీష్‌రావు విజ్ఞప్తి చేశారు.

ప్రజలకు ఇబ్బంది లేకుండా అధికారుల చర్యలు

నిర్మల ఏప్రిల్ 16ఎ:ప్రధాన ప్రతినిధి: లాక్‌డౌన్ పొడిగింపుతో నిర్మల్ జిల్లా అధికార యంత్రాంగం మరింత అప్రమత్తమైంది. ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చర్యలు చేపడుతున్నది. 19 కరోనా పాజిటివ్ కేసులు నమోదు కావడం, ఇద్దరు మృతి చెందడంతో జిల్లాను రెడ్‌జోన్‌గా ప్రకటించారు. ఇప్పటికే జిల్లాలో లాక్‌డౌన్‌తో పాటు కర్ఫ్యూ అమల్లో ఉంది. రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ నిరంతరం అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. ప్రజలకు కూరగాయలు, నిత్యావసరాల్లో కొరత లేకుండా చర్యలు చేపడుతున్నారు. జిల్లాలో హోల్‌సేల్ కిరాణా వ్యా పారులు వివిధ రాష్ట్రాల్లోని కంపెనీల నుంచి సరుకులు లారీల్లో తెప్పించుకుంటారు. సరుకు రవాణాకు ఇబ్బందులు ఎదురైతే అధికారులు రంగంలోకి దిగి మాట్లాడుతున్నారు. ఆయా కంపెనీలు, హోల్‌సేల్ డీలర్లతో ధరల నియంత్రణపై మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో ఇప్పటికే 2.04లక్షల రేషన్‌కార్డుల లబ్ధిదారులకు ఉచితంగా 12 కిలోల బియ్యం అందించడంతో పాటు రేషన్‌కార్డుదారుకు రూ. 1500 చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు సోమవారం జమ చేశారు. రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న 3,241 మందికి 12కిలోల చొప్పున 389 క్వింటాళ్ల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. జిల్లాలో 6,022 వలస కూలీలకు 12కిలోల చొప్పున 722 క్వింటాళ్లు పంపిణీ చేశారు.

ఇంటి వద్దకే సరుకులు..

ఇంటింటికీ నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేస్తున్నారు. కిలో చొప్పున నూనె, కందిపప్పు, ఉల్లిగడ్డలు, కారం పొడితో కూడిన కిట్లను రూ. 250కి ఇంటింటికీ సరఫరా చేస్తున్నారు. మిర్చి, టమాట, ఆలు తదితర ఐదారు రకాల కూరగాయల ప్యాకెట్లను రూ. 100కే అందిస్తున్నారు. నిత్యావసరాలు, కూరగాయలను మున్సిపల్ వాహనాల్లో ఇంటింటికీ సరఫరా చేస్తున్నారు. గురువారం (నేటి నుంచి) ఇదే వాహనాల్లో చక్కెర, టీపొడి, నూనె, ఇతర నిత్యావసర ప్యాకెట్లు సైతం సరఫరా చేయాలని నిర్ణయించా రు. మరోవైపు నిర్మల్‌లోని మోర్, హెరిటేజ్, డీఎస్ మార్ట్, మారుతీ మార్ట్, శ్రీ హైపర్ మార్కెట్‌తో పాటు హోల్‌సెల్ వ్యాపారులు ఫోన్ ద్వారా హోం డెలివరీ చేయనున్నారు. లోకల్ విక్రయాలు చేయడానికి లేదు. ఫోన్ చేసిన వారికి అవసరమైన సరుకులు ఇంటికి తీసుకెళ్లి ఇవ్వనున్నారు. మరోవైపు గ్రామాల్లోని కిరాణా దుకాణాల వాళ్లకు సరుకుల కోసం పాస్‌లు జారీచేస్తున్నారు. వీరు హోల్‌సేల్ షాపులకు వచ్చి పాస్ చూపించి సరుకులు తీసుకెళ్లనున్నారు. జిల్లాలో 204కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. 91 మొక్కజొన్న, 9 శనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్నారు.

అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం..

జిల్లాలో నిర్మల్, భైంసాలో ఐసోలేషన్, ఐసీయూ, క్వారంటైన్ కేంద్రాలను ఏర్పాటు చేశాం. 14 కంటెన్మెంట్ జోన్లను గుర్తించి ఆ ప్రాంతాల్లోకి రాకపోకలు నిషేధించాం. ఈనెల 30వరకు కర్ఫ్యూ అమల్లో ఉంటుంది. ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులు ఇంటికే ప్రత్యేక వాహనాల్లో చేరవేస్తున్నాం. జిల్లాలో ఎవరూ ఆకలితో అలమటించ కూడదన్న ఉద్దేశంతో బియ్యం పంపిణీ చేశాం. నిత్యావసర సరుకులు, రేషన్ బియ్యం నిల్వలకు ఎలాంటి ఇబ్బంది లేదు. ఎప్పటికప్పుడు ఇతర రాష్ట్రాల నుంచి తెప్పిస్తున్నాం. ధరలను అదుపులో ఉంచేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నాం. గ్రామాల్లోనే రైతుల నుంచి ధాన్యం, మక్కలు, శనగ కొనుగోళ్లు చేస్తున్నాం.

మహారాష్ట్రలో పెరుగుతున్న కేసులు

ముంబై,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): మహారాష్ట్రలో కరోనా మహమ్మారి తీవ్రత భయంకరంగా ఉంది. రోజురోజుకీ పాజిటివ్ కేసుల సంఖ్య భారీగా పెరిగిపోతున్నది. ముఖ్యంగా ముంబైలో అతిపెద్ద స్లమ్ ఏరియా ధారవిలో కరోనా కేసుల సంఖ్య పెరుగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కొత్తగా మరో 11 కరోనా కేసులు నమోదయ్యాయి. ఇప్పటికే మహారాష్ట్రలో కరోనా కేసుల సంఖ్య 3వేలు దాటింది. 295 మంది కోలుకుని డిశ్చార్జ్ అవ్వగా..187 మంది మృతిచెందారు.

కష్టపడ్డ ప్రతి రైతుకు ఫలితం దక్కుతుంది : హరీష్‌రావు

సిద్దిపేట, ఏప్రిల్ 16: దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి గింజకు మద్దతు ధర అందిస్తున్నామని మంత్రి హరీష్‌రావు స్పష్టం చేశారు.

దీంట్లో భాగంగా రాష్ట్రంలో 7 వేల వరి, మొక్కొజొన్న కొనుగోళ్ల కేంద్రాలను ప్రారంభించారని తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలోని మర్కుక్ మండలంలోని వరదరాజ్‌పూర్, గజ్వేల్ మండలంలోని సిమెగాటం గ్రామాల్లో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను మంత్రి హరీష్‌రావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. కష్టపడ్డ ప్రతి రైతుకు ఫలితం దక్కుతుందన్నారు మంత్రి. రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు టోకెన్లు లేకుండా రైతులు ధాన్యాన్ని తీసుకురావొద్దు. వరి పంట కోసిన తర్వాత బాగా ఆరబెట్టి కొనుగోళ్ల కేంద్రాలకు తీసుకురావాలని మంత్రి సూచించారు.

లాక్‌డౌన్‌లో పనిచేయని అత్యవసర సేవలు

గర్భిణికి సాయంగా రాని పోలీసులు, వైద్య సిబ్బంది
మంత్రి ఇలాఖాలోనే నడిరోడ్డుపై గర్భిణి ప్రసవం
ఘటనపై తీవ్రంగా స్పందించి విచారణకు ఆదేశించిన జగదీశ్వర్ రెడ్డి
అత్యవసర వైద్య సేవలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టరు హుకూం

సూర్యాపేట,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): సూర్యాపేట జిల్లాలో అర్ధరాత్రి నడిరోడ్డుపై గర్భిణీ ప్రసవించిన ఘటన ఓ వైపు కలకలం రేపుతుండగా...మరోవైపు మంత్రి జగదీష్‌రెడ్డి ఈ ఘటనపై ఆరా తీశారు. దీనికి సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని జిల్లా ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వెంటనే అప్రమత్తమై డీఎంహెచ్‌వో నిరంజన్ జనరల్ ఆసుపత్రిలో ఘటనపై విచారణ చేపట్టారు.

సూర్యాపేట జిల్లా శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం సమీపంలో నివాసం ఉంటున్న రేష్మ అనే మహిళకు అర్ధరాత్రి పురిటినొప్పులు వచ్చాయి.

108కు ఫోన్ చేసినా స్పందించక పోవడంతో కుటుంబసభ్యులు ఆమెను స్కూటీపై ఆస్పత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. అయితే రెడ్‌జోన్ కారణంగా ఎక్కడికక్కడ బారికేడ్లు ఉండటంతో వారు తీవ్రంగా ఇబ్బందులకు గురయ్యారు. వాహనం ఏర్పాటు చేయాలని పోలీసులను కోరినప్పటికీ డ్రైవర్ లేదని పోలీసులు తెలపడంతో స్థానికుల సాయంతో ఆస్పత్రికి తరలించేందుకు ఆమె భర్త యత్నించాడు. అయితే అప్పటికే పురిటినొప్పులు అధికం కావడంతో రేష్మ నడిరోడ్డులోనే ఆడశిశువుకు జన్మనిచ్చింది. కాగా పేగుమెడలో వేసుకుని బిడ్డ పుట్టడంతో వెంటనే వచ్చి చికిత్స చేయాల్సిందిగా జనరల్ ఆస్పత్రి సిబ్బందిని భర్త కోరారు. తాము రాలేమని 108లోనే తీసుకురావలి సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. చివరకు 108 రావడంతో తల్లీ, బిడ్డను ఆస్పత్రికి తరలించారు. ఇరువురు క్షేమంగా ఉండటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటన కారణంగా జరిగిన నిర్లక్ష్యంపై సర్వత్రా నిరసనలు ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. అర్ధరాత్రి నడిరోడ్డుపై గర్భిణీ ప్రసవ ఘటనపై కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు. కంటైన్మెంట్ ప్రాంతాల్లో 24 గంటల పాటు ఓ మెడికల్ ఆఫీసర్‌ను అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర పరిస్థితుల నేపథ్యంలో ప్రతి 50 ఇళ్లకు ఓ వైద్య బృందాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కంటైన్మెంట్ ప్రాంతంలో ఎమర్జెన్సీ స్థితిలో ఉండే వారి వివరాలను సేకరించి వారికి వైద్య సిబ్బంది ఫోన్ నంబర్లు ఇవ్వాలని ఆదేశించారు. నడిరోడ్డుపై గర్భిణి ప్రసవం సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులు, వైద్య సిబ్బందికి కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచనలు చేశారు. మొత్తంగా లాక్‌డౌన్ ప్రభావం గర్భిణిల ప్రాణాల మీదకు తెస్తోంది. సూర్యాపేటలో గర్భిణి నడిరోడ్డుపైనే ప్రసవించిన ఘటన అధికారుల అలసత్వాన్ఇన ఎత్తిచూపింది. అర్ధరాత్రి పురిటి నొప్పులు రావడంతో అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు, వైద్య సేవల కోసం ఎవరికి ఫోన్ చేసినా స్పందించలేదు. దీంతో కుటుంబసభ్యులే కొద్దిదూరం రోడ్డుపైకి వెళ్లి ఆస్పత్రికి వెళ్లేందుకు బయలుదేరారు. అయితే రెడ్‌జోన్ పరిధి అని రోడ్డును పూర్తిగా బ్లాక్ చేయడంతో ముందుకు వెళ్లలేని పరిస్థితుల్లో నడిరోడ్డు పైనే మహిళ ప్రసవించి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తనభార్య రేష్మకు అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో నొప్పులు రావడంతో భర్త వెంకన్న 108కు ఫోన్ చేశారు. అయినా సిబ్బంది స్పందించలేదు. గంట తర్వాత వస్తామని తెలిపారు. పక్కనే ఉన్న పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సహాయం చేయాలని బతిమిలాడాడు. ఎవ్వరూ లేరని, వాహనాలు ఉన్నా డ్రైవర్ లేరని చెప్పడంతో కంగారుగా భార్య దగ్గరకు పరిగెత్తాడు. ఈలోపు నిండు గర్భిణి అయిన మహిళ ప్రసవించింది. కనీసం పేగు కూడా తొలగించలేని పరిస్థితి. ఈ లోపలే స్థానికులు ఆటో తీసుకురావడంతో భర్త, స్థానికులు సూర్యాపేట జనరల్ ఆస్పత్రికి వెళ్లారు. డ్యూటీలో ఉన్న వైద్య సిబ్బందికి పరిస్థితిని వివరించి వైద్యం అందించేందుకు రావాలని కాళ్లావేళ్లా బతిమిలాడారు. అయినా వారు కనికరించలేదు. తాము రాలేం..పొమ్మన్నారు. ఈలోగా రాత్రి విధులు నిర్వహిస్తున్న కోదాడ రూరల్ సీఐ శివరాంరెడ్డి వెంటనే జనరల్ ఆస్పత్రికి వచ్చి అంబులెన్స్ కోసం ప్రయత్నించారు. ఆస్పత్రిలో ఉన్న వైద్య సిబ్బందిని సహాయం చేయాలని కోరినా 108కు ఫోన్ చేస్తే వారే వస్తారని సలహా ఇచ్చి మరీ నిరాకరించారు. కొద్దిసేపటికే 108 అంబులెన్స్‌కు రావడంలో జనరల్ ఆస్పత్రికి తరలించారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉండటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. లాక్‌డౌన్ ప్రభావంతో రోడ్లు బ్లాక్ చేయడం, అత్యవసర పరిస్థితుల్లో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో నడిరోడ్డుపై బిడ్డ జన్మించే పరిస్థితి నెలకొంది.

లాక్‌డౌన్ అనంతర పరిణామాలపై స్పష్టత ఇవ్వాలి

ఇప్పటి నుంచే వ్యూహాన్ని ప్రకటించాలి
లాక్‌డౌన్ ఒక్కటే కరోనా నియంత్రణ మంత్రం కారాదు
ర్యాపిడ్ టెస్టింగ్‌లకు అనుమతులు చేపట్టాలి
మీడియాతో రాహుల్ వీడియో కాన్ఫరెన్స్

న్యూఢిల్లీ,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ నియంత్రణకు లాక్‌డౌన్ ఒక్కటే పరిష్కారం కాదు అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రభుత్వం దూకుడుగా, వ్యూహాత్మకంగా కరోనా పరీక్షలు చేపట్టాలన్నారు. దేశవ్యాప్తంగా హాట్‌స్పాట్, నాన్-హాట్‌స్పాట్ జోన్లు ఉండాలని సూచించారు. అలాగే లాక్‌డౌన్ అనంతర చర్యలపై స్పష్టత ఇవ్వాలని అన్నారు. కోవిడ్19పై రాహుల్ గురువారం వీయిఓ కాన్ఫరెన్స్ ద్వారా మీడియాతో మాట్లాడారు. లాక్‌డౌన్‌తో కేవలం స్వల్ప కాలం మాత్రమే వైరస్‌ను నియంత్రించగలమని, కానీ టెస్టింగ్‌ను పెంచి, దాన్ని వెంటాడితేనే తప్ప ఆ వైరస్ నుంచి శాశ్వత విముక్తి దక్కదన్నారు. దేశంలో ప్రస్తుతం టెస్టింగ్ లెవల్స్ తక్కువగా ఉన్నాయని రాహుల్ అన్నారు. దేశవ్యాప్తంగా కరోనా పరీక్షలను దూకుడు రీతిలో చేపట్టాలని ఆయన ప్రభుత్వానికి సూచన చేశారు. తన వ్యాఖ్యలను విమర్శలుగా స్వీకరించరాదని ఆయన అన్నారు. ప్రస్తుతం పరిస్థితి సీరియస్‌గా ఉన్నదని, అన్ని రాజకీయ పార్టీలు కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. వైరస్‌ను ఓడించాలంటూ దేశ ప్రజలు కూడా సంఘటితం కావాలన్నారు. గత కొన్ని నెలల నుంచి దేశ, విదేశీ నిపుణులతో వైరస్ గురించి చర్చించానని, వారి చెప్పిన విషయాలను మీకు విన్నవిస్తున్నట్లు రాహుల్ తెలిపారు. వైరస్ పరీక్షలు నిర్వహిస్తేనే, అప్పుడు ఎవరినైనా ఐసోలేట్ చేయడం వీలవుతుందన్నారు.

మన టెస్టింగ్ రేటు కేవలం 199-మిలియనగా ఉన్నట్లు రాహుల్ చెప్పారు. ఇది జిల్లాకు 350గా ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే కరోనా మహమ్మారిపై రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలూ పోరాటం చేయాలని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. రాజకీయంగా ఒకరిపై ఒకరు బురద చల్లుకోడానికి ఇది సమయం కాదని, ప్రతి ఒక్కరూ నిర్మాణాత్మక సలహాలివ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రధాని నరేంద్ర మోదీతో చాలా అంశాల్లో నేను విభేదిస్తా. కానీ, ఈ సమయం మాత్రం అందుకు సరైంది కాదు. అందరూ ఐకమత్యంతో ఉమ్మడి శత్రువుతో పోరాడాల్సిన సమయమిదని రాహుల్ స్పష్టం చేశారు. ఈ రోజు తాను కేవలం నిర్మాణాత్మకంగానే మాట్లాడుతూ.. ప్రభుత్వానికి నిర్మాణాత్మక సలహాలు ఇస్తున్నానని ఆయన తెలిపారు. ఎవరిపై వ్యక్తిగతంగా, రాజకీయంగా బురద చల్లడానికి తాను మాట్లాడటం లేదని, అందరూ ఐకమత్యంతో కరోనా వైరస్‌పై పోరాడాల్సిన సమయమని రాహుల్ తేల్చి చెప్పారు.

వలసకార్మికుల గోడు పట్టించుకోండి: సిబాల్

కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత కపిల్‌సిబాల్ కేంద్రంపై మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. వలస కార్మికులు సరిహద్దు ప్రాంతాల్లో అల్లాడిపోతున్నారని, వారిపట్ల లాఠీచార్జ్ చేయడం సరైంది కాదన్నారు. ఎక్కడివారు అక్కడే ఉండాలంటూ సుధీర్ఘ ప్రసంగాలు ఇచ్చే బదులు వారికి అవసరమైన రేషన్, డబ్బు సహాయం అందించి ఈ కష్టకాలంలో వారికి తోడ్పాడునందించాలని అన్నారు. లాక్‌డౌన్ కారణంగా ఎక్కడివారు అక్కడే ఉండాలన్న ప్రభుత్వ సూచనను పాటిస్తున్నప్పుడు, ప్రజల బాగోగులు చూసే బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందన్నారు. ఇక 21 రోజుల లాక్‌డౌన్ కాస్తా మే3 వరకు ప్రకటించడంతో ముంబైలోని వలసకార్మికులు తమను స్వస్థలాలకు పంపాలంటూ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయగా, పోలీసులు వారిపై లాఠీచార్జ్ చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ కష్టకాలంలో వలస కార్మికులు, నిరుపేదలకు ఆహారం అందించేందుకు తమ వంతు కృషిచేస్తున్న వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థలను కపిల్ సిబాల్ అభినందించారు.

సూర్యాపేటలో అర్ధరాత్రి రోడ్డుపైనే ప్రసవించిన రేష్మ

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.